# విశాలాంధ్ర

## కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శుక్రవారం 31 జనవరి 2025 8 పేజీలు


## పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమలు

- ఫిబ్రవరి 10వరకు నామినేషన్లు స్వీకరణ
- 27న పోలింగ్, మార్చి 3న లెక్కింపు
- ఎమ్మెల్సీ ఎన్నికలపై అధికారులతో కలెక్టర్ సమావేశం

**విశాలాంధ్ర-విజయవాడ:** ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీఐ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ జి.లక్ష్మీశ గురువారం ఎమ్మెల్సీ ఎన్నికలపై ఆర్‌డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తదితరులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్ఠ అమలుకు అధికారులు కృషిచేయాలని ఆదేశించారు .ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ అవుతుందని, ఫిబ్రవరి 10 వరకు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. ఫిబ్రవరి 27న పోలింగ్, మార్చి 3న లెక్కింపు ఉంటుందని తెలిపారు. షెడ్యూల్ విడుదలతోనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియ ముగింపు తేదీ మార్చి 8 వరకు కోడ్‌ను పకడ్బందీగా అమలుచేయాలని స్పష్టం చేశారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పక పాటించి సహకారం అందించేలా డివిజన్, జిల్లాస్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఎంసీసీ నియమ నిబంధనలు, ఉల్లంఘనలపై చర్యలు తదితర అంశాలను వివరించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల అధికారిక కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయకూడదని, పొలిటికల్ పోస్టర్లు, ఫ్లెక్సీలు, చిహ్నాలు వంటివి తొలగించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, పబ్లిక్ ప్రాంతాల్లో రాజకీయపరమైన ఫొటోలు, పోస్టర్లు వంటివి తొలగించాలన్నారు.

**2024, డిసెంబర్ 30 వరకు 78,238 మంది ఓటర్లు...**

పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 2024, డిసెంబర్ 30 వరకు చూస్తే ఎన్‌టీఆర్ జిల్లాలో 101 పోలింగ్ స్టేషన్ల మిగతా 2 లో

# బరితెగింపు

- ఇసుకను తోడేస్తున్న తోడుదొంగలు
- ఎంపీ అండదండలతో యథేచ్ఛగా దోపిడీ
- అర్ధరాత్రి వేళలో ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న వైనం
- సహజవనరుల దోపిడీదారులపై చర్యలు తీసుకోవాలి
- సీఎం చంద్రబాబుకు దోనేపూడి శంకర్ బహిరంగ లేఖ

**విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్):** నది మధ్య వరకు వందలాది వాహనాలను తీసుకెళ్లి ఇసుకను అక్రమంగా తవ్వి కోట్లాది రూపాయిలు సొమ్ము చేసుకునేందుకు అధికార పార్టీ నేతల అండదండలతో అక్రమార్కులు బరితెగిస్తున్నారు. ఇసుక విషయంలో ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవద్దని సాక్షాత్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పదేపదే హెచ్చరిస్తున్నా నేతలు లక్ష్య పెట్టే పరిస్థితులు దరిదాపుల్లో కనిపించడంలేదు. నదీ ప్రవాహంలోకి వెళ్లి ఇసుకను తోడుస్తున్న తోడుదొంగలపై చర్యలు తీసుకునేందుకు అధికారులు అటు వైపు దృష్టి పెట్టే పరిస్థితులు లేకపోవడంతో యథేచ్ఛగా సాగుతున్న ఇసుక అక్రమరవాణా అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. అధికారం మాది అడిగేదెవరు.. ఆపేదెవరు అని ఎంపీ కేశినేని శివనాథ్ అండదండలతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారని ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. జిల్లాలోని మున్నేరు పరివాహక ప్రాంతమైన నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని ఇందుగపల్లి, మలక్కాపురం, వేదాద్రి, లింగాల, సెనగపాడు తదితర ప్రాంతాలనుండి భూగర్భ జలాలకు నష్టం కలిగించేలా నదీ గర్భాన్ని చీల్చివేస్తున్న వైనం. నది మధ్యలో దాదాపుగా 210 యంత్రాలతో ఇసుకను తోడేసి నెంబర్ ప్లేట్లు లేని టిప్పర్లతో ప్రక్క రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తుంటే ఆ ప్రజాప్రతినిధి ఒత్తిడిలతో చేసేదేమిలేక సంబంధిత అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని పలువురు వాపోతున్నారు. తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలకు ఇసుక అక్రమంగా కోట్లాది రూపాయిలు సోమ్ము చేసుకుంటూన్న అధికార యంత్రాంగం తమకు ఎటువంటి సంబంధంలేనట్లుగా వ్యవహరిస్తోందంటున్నారు. ఇసుక అక్రమాలపై అనేకమార్లు ఫిర్యాదులు చేసిన నామమాత్రంగా కేసులు పెట్టి, కొద్దిపాటి రుసుములు వేసి వాహనాలను వదిలిస్తున్నారని తెలుస్తోంది. అక్రమార్కుల వద్ద మాముళ్లు తీసుకుని ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని పలువురు వెల్లడిస్తున్నారు. నాడు మిగతా 2 లో

## పేదల సొంతింటి కల నెరవేర్చే వరకూ రాజీలేని పోరు

### సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** రాష్ట్రంలోని నిరుపేద ప్రజలకు పట్టణాలలో రెండు సెంట్లు భూమిని గ్రామాల్లో మూడు సెంట్లు భూమిని ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేయటంపై సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి హర్షం వ్యక్తం చేశారు. గుంటూరు హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల వార్డు సచివాలయం 94, 95, 96 వద్ద రెండు సెంట్లు ఇంటి స్థలాన్ని ఇవ్వాలని కోరుతూ సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో గురువారం అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోట మాల్యాద్రి మాట్లాడుతూ పేద ప్రజలకు సొంతింటి కలను నెరవేర్చే దిశగా సీపీఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా సీపీఐ పోరాట ఫలితంగా కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన నేపథ్యంలో రాష్ట్రంలోని పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించడానికి ప్రభుత్వం జీఓ విడుదల చేయటాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఇప్పటికే సీపీఐ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో అనేక ప్రాంతాల్లోని సచివాలయాల్లో అర్జీలు ఇచ్చారని, పరిశీలించి అర్హులైన పేద ప్రజలకు రెండు సెంట్లు స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణం కోసం పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.5 లక్షలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ప్రజల అర్జీలను సచివాలయం అధికారులకు అందజేశారు. సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, చిన్నపోతుల విజయకుమార్, నాయకులు జగన్నాధరావు, శీను, వెంకటమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 5న కేంద్ర కార్మిక సంఘాల ఆందోళన

**విశాలాంధ్ర-విజయవాడ:** బీజేపీ ప్రభుత్వం కార్మిక సంఘాల ప్రతిపాదనను పరిగణలోకి తీసుకోకుండా బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్న నేపథ్యంలో 10 కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్తంగా ఫిబ్రవరి 5వ తేదీన ఆందోళనలు చేపడుతున్నట్లు ఏఐటీయుసీ రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటసుబ్బయ్య ప్రకటించారు. గురువారం విజయవాడలోని దాసరి నాగభూషణరావు భవన్ నందు ఏఐటీయూసీ పట్టణ కమిటీ ముఖ్యుల సమావేశం నగర అధ్యక్షులు కేఆర్ ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ నాలుగు కార్మిక చట్టాలకు నిరసనగా బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయాలని కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగు నిరసనకు పట్టణంలోని అన్ని యూనియన్ల ప్రతినిధులు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా కేంద్ర ప్రవేశపెట్టబోయే బడ్జెట్ దేశ ప్రజలందరి జీవన ప్రమాణాలను ఉపాధి అవకాశాలను ఉద్యోగ అవకాశాలను విద్యా వైద్య ఆరోగ్య సదుపాయాలను పెంచే విధంగా మిగతా 2 లో

## పారిశుద్ధ్యం మెరుగునకు ప్రజా భాగస్వామ్యం తప్పనిసరి: కలెక్టర్

**విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం :** స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌లో భాగంగా గురువారం వేకువ జామున జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించారు. పలుచోట్ల తడి, పొడి చెత్త వేరుచేయకుండా ఒకే దాంట్లో వేయడాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. డోర్ టు డోర్ వెళ్లి ఇళ్ల యజమానులకు తడి, పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. మన పరిసరాలను, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రతి ఒక్కరూ నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బందికి సహకరించాలని, తడి. పొడి వ్యర్థాలను వేర్వేరు డస్ట్‌బిన్‌ల్లో వేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రత మనదైనందిన జీవితంలో భాగం కావాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం, ఆయుష్షు పెరుగుతుందన్నారు. హైనీ స్కూల్ వద్ద నగరపాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బంది నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనంపై శానిటేషన్ పనులను మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వార్డుల్లోని మారుమూల ప్రాంతాలలో నూ శానిటేషన్ పనులను పరిశీలించారు. అన్నా క్యాంటీన్లో పదార్థాల నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాజకీయ పార్టీలు పాటించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : కృష్ణ-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల నిర్వహణ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకె. బాలాజీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృష్ణ-గుంటూరు గ్రాడ్యుయేట్ల నియోజకవర్గ ద్వైవార్షిక ఎన్నికల నిర్వహణకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందన్నారు. జనవరి 29 నాటికి జిల్లాలో మొత్తం 63,143 మంది ఓటర్లు నమోదయి ఉన్నారని, వీరిలో 35,343 మంది పురుషులు, 27,796 మంది స్త్రీలు, నలుగురు థర్డ్ జండర్‌గా నమోదయ్యారన్నారు. ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలోని గుడివాడ, మచిలీపట్నం, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్లలో ముసాయిదా జాబితా ప్రకారం 76 పోలింగ్ స్టేషన్లు సిద్ధంగా ఉంచామని, వీటికి సంబంధించి నివేదికను ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు పంపించడం జరిగిందన్నారు. ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు ఎన్నికలకు సంబంధించి ప్రవర్తన నియమావళి ఈ నెల 29వ తేదీ నుండి అమలులో ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే మార్చి 8వ తేదీ వరకు అమలులో ఉంటుందన్నారు. జిల్లాలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు తమ పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ డీకె. బాలాజీ కోరారు. ఈ సమావేశంలో ఎలక్షన్ సెక్షన్ డిటి ఎం వి. శ్యామనాథ్, కోఆర్డినేషన్ సెక్షన్ డిటి వై. లక్ష్మీనారాయణ, పివి. గజేంద్రరావు (బిజెపి), కొడాలి శర్మ (సిపిఐ ఎం) షేక్ సిలార్ దాదా (వైఎస్ఆర్‌సిపి), అబ్దుల్ మతీర్ (ఐఎన్‌సి), ఎస్. బాలాజీ (బిఎస్‌పి) పాల్గొన్నారు.

### డాక్యుమెంట్స్ పోయినవి

కొల్లూరి రమేష్ బాబు, తండ్రి: కొల్లూరి సోమేశ్వరరావు, స్వాధీన హక్కు భుక్తములతో విజయవాడ టౌన్ పరిధిలోని మునిసిపల్ డోర్ నెం.53-4-46, య ఎలిగెన్సీ, ఆర్‌పి టవర్స్ ఎదురుగా నివసించుచున్నాను.

నేను ది:15-12-2024 ఆదివారం నాడు విజయవాడ బస్టాప్ దగ్గర నా యొక్క ఒరిజినల్ టైటిల్ డీడ్స్ మరియు లింకు డాక్యుమెంట్స్ యొక్క నెంబర్లు: 2829/1992, 6197/2008, 6060/2001, 3260/2006 మరియు 944/2004 ను పోగొట్టుకొని ఉన్నాను, ఎంత వెతికిన దొరకలేదు. కావున ఎవరికైన దొరికిన ఎడల నన్ను సంప్రదించగలరు.

ఇట్లు: **కాపుదాసి జ్యోతి**, అడ్వకేట్
యన్‌వికెఆర్ టవర్స్, షాపు నెం.3,
సిద్ధార్థ ఆర్ట్స్ కాలేజి దగ్గర, విజయవాడ
సెల్: 9347434031

తేది:29-01-2025
ప్రదేశం: విజయవాడ

### బహిరంగ ప్రకటన

శ్రీ ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు ఓ.ఎస్.నెం.**137/2023** ఇన్ ఐ.ఎ. నెం.**601/2023** అను దావాను ఉయ్యూరు, డో.నెం. 1-81 నివాసస్తులైన **వెంకట చలపతిరావు గారి కుమారుడు దేవాబత్తుల అనీల్‌కుమార్ గారు 1. వేములవాడ పోతురాజు గారు, తండ్రి వీరయ్య**, బిసికాలనీ, ఆకునూరు, ఉయ్యూరు మండలం, కృష్ణాజిల్లా, **2. వేములవాడ సతీష్, తండ్రి లేటు పోతురాజు**, బిసికాలనీ, ఆకునూరు, ఉయ్యూరు మండలం, కృష్ణాజిల్లా, అనువారిపై దాఖలు చేసియున్నారు. పై ఇరుపార్టీల మధ్య పై కోర్టులో అటాచ్‌మెంట్ బిఫోర్ జడ్జిమెంట్ పిటీషన్ పెండింగ్‌లో ఉన్నది. ఈ దిగువ మరియు పై దావాలో తెలిపిన షెడ్యూలు ఆస్తికి వీరిరువురు అనగా వేములవాడ పోతురాజు, వేములవాడ సతీష్ యజమానులుగా ఉన్నారు. ఈ యొక్క ఆస్తిని కొనదలచినవారికి ఈ ఆస్తి పై కోర్టు పరిధిలో ఉన్నదని, కేసు నడుస్తున్నదని ఇందుమూలంగా తెలియపరడమైనది.

షెడ్యూలు : కృష్ణాజిల్లా, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, ఉయ్యూరు మండలం, ఆకునూరు గ్రామం, **ఆర్.ఎస్.నెం.194/7**లోని డో.నెం.3-140లో గల 240 చ.గ.ల నివేశన స్థలము అందలి ఆర్.సి.సి. బిల్డింగ్‌కు హద్దులు.
**తూర్పు:** అపల సందం సుభద్రమ్మ మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం :** ఈ ఆస్తి సరిహద్దు మరియు ఆవల 1 1/2 అడుగుల ఆవల వారి ఖాళీ స్థలం హద్దు. **ఉత్తరం:** పంచాయితీ వారి సిసిరోడ్డు హద్దు. **పడమర:** పంచాయితీ వారి సిసిరోడ్డు హద్దు. ఈ నాలుగు హద్దుల మధ్య గల చ.గ. 240ల నివేశన స్థలము అందలి ఆర్.సి.సి. బిల్డింగ్.

**వి.కిరణ్ కుమార్, అడ్వకేట్**
డో.నెం.**29-6-32/2,**
ఆర్.ఆర్.రోడ్, సూర్యారావుపేట, విజయవాడ.
సెల్ : **9666633666**

### మహీంద్రా హోమ్ ఫైనాన్స్

**కార్పొరేట్ ఆఫీస్:** మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్ అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

**రీజనల్ ఆఫీసు:** H.No.54-15-1/20, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008

#### స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.54 ఆఫ్ 2002) ప్రకారం మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **ది:5-08-2024** నాటికి **రూ.4,97,470.56/- (అక్షరాల నాలుగులక్షల తొంభైఏడువేల నాలుగువందల డెబ్బైరూపాయల యాభైఆరు పైసలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీతలు మరియు హామీదారు: **శ్రీకాంత్ గొట్టెం, శ్రీమతి గొట్టెం జ్యోతి** వీరిని కోరుతూ **ది:29-08-2024** వ తేదీన డిమాండు నోటీసును జారీచేయడమైనది. సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీతలు మరియు హామీదారు విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్థిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **25 జనవరి, 2025** న **సింబాలిక్ స్వాధీనం** చేసుకొన్నారని ఋణగ్రహీతకు, సహ-ఋణగ్రహీతలకు, హామీదారునకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది. ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి మొత్తం బకాయి **రూ.4,97,470.56/- (అక్షరాల నాలుగులక్షల తొంభైఏడువేల నాలుగువందల డెబ్బైరూపాయల యాభైఆరు పైసలు మాత్రమే)** చెల్లించవలసిన తదుపరి వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు, సహ-ఋణగ్రహీతలకు మరియు హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది. ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీతలకు మరియు హామీదారుకు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్థిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

స్థిరాస్థి వివరము

గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి గ్రామ పంచాయితి పరిధి, అమరావతి డి.నెం.251/బి లోని విస్తీర్ణం 1180 చ॥అడుగులు లేక 83.41 చ॥గ॥లు లేక 69.74 చ॥మీ॥లోని ఆర్‌సిసి భవనము (డోర్ నెం.5-92) నకు హద్దులు: తూర్పు: వెండర్ వదిలిన ఉమ్మడి దారి మరియు గొట్టం పెదబాబు, దక్షిణం: గొట్టం పెదబాబు గారి ఆస్థి, పడమర: వనమా బాబు గారి ఆస్థి, ఉత్తరం: పంచాయితి బజారు.

లోన్ అగ్రిమెంట్ నెం: **XSEMGUN00796787**
స్థలం: అమరావతి
తేది: 25-01-2025

అధీకృత అధికారి
For మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


మొదటి పేజీ తరువాయి

## బరితెగింపు

వైసీపీ నేతలు ఇసుక అక్రమాలకు పాల్పడగా వారిని తీవ్రస్థాయిలో విమర్శించిన టీడీపీ నేతలు కొందరు అంతకు మించి అక్రమాలకు పాల్పడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. అక్రమంగా ఇసుక తవ్వకాల్లో వైసీపీకి ఏమీ తీసిపోమని కొందరు టీడీపీ నేతలు నిరూపిస్తున్నారు. సహజ వనరుల దోపిడీని అరికట్టాలని, అక్రమ ఇసుక, మట్టి దోపిడీదారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు బహిరంగ లేఖలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పేర్కొన్నారు. గురువారం దాసరి భవన్ వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో శంకర్ లేఖలోని అంశాలపై మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లాలో మున్నేరు పరివాహక ప్రాంతమైన నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని ఇందుగపల్లి, మలక్కాపురం, వేదాద్రి, లింగాల, సెనగపాడు తదితర ప్రాంతాలనుండి గత 4 నెలలుగా తెలంగాణ ప్రాంతానికి అక్రమంగా నది మధ్యలో 210 మిషన్ లతో మట్టి, ఇసుకను రవాణా చేస్తున్నారని వస్తున్న ఆరోపణలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. 'వారు పోతే వీరు వీరు పోతే వారు'' కాదేది అనర్హం అన్నట్లుగా భూగర్భ జలాలకు నష్టం కలిగించేలా నదీ గర్భాన్ని చీలుస్తున్నారని వెల్లడించారు. నెంబర్ ప్లేట్లు లేని టిప్పర్లతో అర్ధరాత్రుల్లో నిబంధనలకు విరుద్ధంగా భూగర్భ జలాలకు నష్టం జరుగుతుంటే, యథేచ్ఛగా అక్రమ ఇసుకను తవ్వేస్తుంటే, ఆర్‌టీవో, పోలీసు శాఖ, అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని తెలిపారు. ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠినంగా శిక్షిస్తామని చెప్పిన మీ మాటలు ఖాతరు చేయటంలేదని, పట్టుబడిన వారు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(నాని) ఆదేశాలు మేరకు తరలిస్తున్నామని సమాధానం ఇవ్వటంతో "కంచే చేను మేసినట్లుగా ఉందని, ఆంధ్ర ప్రదేశ్ నుంచి పక్క రాష్ట్రాలకు తరలిస్తున్న ఇసుక మాఫియాను, సహకరిస్తున్న అధికార యంత్రాంగంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, భూగర్భ గనుల శాఖామంత్రి కొల్లు రవీంద్ర, వీరూ ఈ ప్రాంతాలలో పర్యటించి ఉన్న పరిస్థితులను పరిశీలించాలని కోరారు. ఎన్టీఆర్ జిల్లా మైనింగ్ డిడి ఏ శ్రీనివాస్ కుమార్, జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు. ఈ సమావేశంలో సీపీఐ ఎన్ టిఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రాయప్ప, సీపీఐ జగ్గయ్యపేట మండల కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, ఏఐటీయూసీ కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కె.మధు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎల్.గోవిందరాజులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమలు

పరిధిలో 45,540 మంది పురుషులు, 32,685 మంది మహిళలు, 13 మంది టీజీ ఓటర్లు మొత్తం 78,238 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల జాబితాలో పేరు నమోదుకు వీలుకల్పించే ఫారం-18 పెండింగ్ దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలన్నారు. ఒక పోలింగ్ స్టేషన్ పరిధిలో వెయ్యి ఓట్లు కంటే ఎక్కువగా ఉన్నట్లయితే అవసరమైన అగ్జలరీ పోలింగ్ బూత్‌లకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల వద్ద అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

టెలి కాన్ఫరెన్స్‌లో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## 5న కేంద్ర కార్మిక సంఘాల ఆందోళన

ఉండాలి తప్ప కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా ఉండటం సరికాదన్నారు. పట్టణ కార్యదర్శి మూలే సాంబశివరావు మాట్లాడుతూ పట్టణంలో అన్ని కార్మిక సంఘాలతో త్వరలో మాట్లాడతామని, ఆందోళన కార్యక్రమానికి ప్రభుత్వ అనుమతులు కూడా కోరుతామని దీనికి పట్టణంలోని ప్రతి ఒక్కరూ సహకరించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర నాయకులు బుద్దే రాజా,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేశ్వరరావు ,వీధి విక్రయిదారుల, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెండి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర-ఏ కొండూరు: రైతులకు సేంద్రియ ఎరువుల వినియోగంపై పూర్తిస్థాయిలో అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశా ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఏ కొండూరు మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన యాపిల్ బేర్ (సీమ రేగి) తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటలలో సూక్ష్మ పోషకాల లోపాన్ని గుర్తించి సకాలంలో పోషకాలు ఇచ్చేలా రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు అవగాహన కార్యక్రమాలకు పొలం పిలుస్తుంది వంటి కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని అధికారులను ఆదేశించారు ఉద్యాన శాఖ ఉపాధి హామీ సిబ్బంది సమన్వయంతో పనిచేసి రైతుల తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాగించేలా వారికి చేయూతను అందించాలని అన్నారు ఉద్యానశాఖ తోటల్లో కూరగాయలు చిరుధాన్యాలను అంతర పంటగా వేసుకునేల రైతులను ప్రోత్సహించాలి అన్నారు. ఉద్యాన పంటలు స్థానికంగానే అమ్ముకునే విధంగా స్థానిక మార్కెట్లను అభివృద్ధి చేయాలని సూచించారు ఆదర్శ రైతులుగా ఉన్న వారితో మిగిలిన రైతులతో అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు అలానే సీసీ రోడ్ల నిర్మాణ నాణ్యత పై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు రహదారులతోపాటు రోడ్డుకి ఇరువైపులా డ్రైన్లు ఉండేలా చూడాలని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు రోజువారి వేతనం రూ.295 తగ్గకుండా వచ్చేలా చూడాలని పని ప్రదేశం వద్ద అవసరమైన త్రాగునీరు ఫస్ట్ ఎయిడ్ కిట్లు టెంట్లు వంటి సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు


### మహీంద్రా హోమ్ ఫైనాన్స్

**కార్పొరేట్ ఆఫీస్:** మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్ అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

**రీజనల్ ఆఫీసు:** H.No.54-15-1/20, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008

#### స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.54 ఆఫ్ 2002) ప్రకారం మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **ది:05-08-2024** నాటికి **రూ.6,17,266.69/- (అక్షరాల ఆరులక్షల పదిహేడువేల రెండువందల అరవైఆరు రూపాయల అరవైతొమ్మిది పైసలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీతలు మరియు హామీదారు: **శ్రీ మాత్రం మాధవరావు, శ్రీమతి మాత్రం లక్ష్మీ తిరపతమ్మ, శ్రీ గాసి గేశ్వరరావు** వీరిని కోరుతూ **ది:29-08-2024** వ తేదీన డిమాండు నోటీసును జారీచేయడమైనది. సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీతలు మరియు హామీదారు విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్థిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **25 జనవరి, 2025** న **సింబాలిక్ స్వాధీనం** చేసుకొన్నారని ఋణగ్రహీతకు, సహ-ఋణగ్రహీతలకు, హామీదారునకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది. ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి మొత్తం బకాయి **రూ.6,17,266.69/- (అక్షరాల ఆరులక్షల పదిహేడువేల రెండువందల అరవైఆరు రూపాయల అరవైతొమ్మిది పైసలు మాత్రమే)** చెల్లించవలసిన తదుపరి వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు, సహ-ఋణగ్రహీతలకు మరియు హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది. ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీతలకు మరియు హామీదారుకు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్థిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

స్థిరాస్థి వివరము

గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట సబ్ డిస్ట్రిక్ట్, నరసరావుపేట మండలం, పమిడిపాడు అగ్రహారం పంచాయితి, డి.నెం.252-2, డోర్ నెం.2-1 లోని తూర్పు వైపు గల ఆస్థి, అసెస్‌మెంట్ నెం.772 లోని విస్తీర్ణం 121 చ॥గ॥లు లేక 101.16 చ॥మీ॥లు లేక 1089 చ॥అడుగులు కలిగిన ఆర్‌సిసి భవనము యొక్క హద్దులు: ఉత్తరం: రోడ్డు, తూర్పు: గుడి, దక్షిణం: మాత్రం ఏడు కొండలు, పడమర: మాత్రం రామారావు గారి ఆస్థి.

లోన్ అగ్రిమెంట్ నెం: **XSEMGUN01014308 / 1304167**
**XNHLGUN01159132 / 1562133**
స్థలం: నరసరావుపేట
తేది: 25-01-2025

అధీకృత అధికారి
For మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

### మహీంద్రా హోమ్ ఫైనాన్స్

**కార్పొరేట్ ఆఫీస్:** మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్ అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

**రీజనల్ ఆఫీసు:** H.No.54-15-1/20, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008

#### స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.54 ఆఫ్ 2002) ప్రకారం మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **ది:15-10-2024** నాటికి **రూ.7,22,188.77/- (అక్షరాల ఏడులక్షల ఇరవైరెండువేల నూటఎనభైఎనిమిది రూపాయల డెబ్బైఏడు పైసలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీతలు మరియు హామీదారు: **శ్రీ కిరణ్ కుమార్ గోగులమూడి, శ్రీమతి నాగేశ్వరమ్మ గోగులమూడి** వీరిని కోరుతూ **ది:17-10-2024** వ తేదీన డిమాండు నోటీసును జారీచేయడమైనది. సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీతలు మరియు హామీదారు విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్థిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **30 జనవరి, 2025** న **సింబాలిక్ స్వాధీనం** చేసుకొన్నారని ఋణగ్రహీతకు, సహ-ఋణగ్రహీతలకు, హామీదారునకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది. ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి మొత్తం బకాయి **రూ.7,22,188.77/- (అక్షరాల ఏడులక్షల ఇరవైరెండువేల నూటఎనభైఎనిమిది రూపాయల డెబ్బైఏడు పైసలు మాత్రమే)** చెల్లించవలసిన తదుపరి వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు, సహ-ఋణగ్రహీతలకు మరియు హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది. ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీతలకు మరియు హామీదారుకు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్థిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

స్థిరాస్థి వివరము

కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, వణుకూరు గ్రామం, డోర్ నెం.6-37, ప్రోపర్టీ అసెస్‌మెంట్ రిజిష్టర్ సీ.నెం.426/1ఎ లోని 108.8 చ॥గ॥ల విస్తీర్ణములో ప్లింత్ ఏరియా 750 చ॥అడుగులు కలిగిన ఆర్‌సిసి రూఫ్ భవనము యొక్క డాక్యుమెంట్ నెం.4093/2013. హద్దులు: ఉత్తరం: ఒక చ॥గజం దారి మరియు మురుగు కాలువ, దక్షిణం: గోగులమూడి ప్రకాశం గారి ఆస్థి, తూర్పు: గోగులమూడి అమల్‌రాజ్ గారి ఆస్థి, పడమర: పంచాయితి రోడ్డు.

లోన్ అగ్రిమెంట్ నెం: **XSEMVJW00573978**
స్థలం: పెనమలూరు
తేది: 30-01-2025

అధీకృత అధికారి
For మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## బాలకృష్ణకు కళా సంస్థల అభినందనలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: లెజెండ్ సినీ హీరో నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ ప్రకటించిన సందర్భంగా కళా సంస్థలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. గురువారం ఉదయం కౌతాపూర్ణానందం సత్రంలోని కళా సంస్థల కార్యాలయంలో తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ప్రతినిధి కె డేవిడ్ రాజు, సువర్ణమణి రిథమ్స్ అధ్యక్షులు మారేపల్లి జోషి, ప్రిన్స్ మెలోడీస్ అధ్యక్షులు ప్రిన్స్, జెపి అండ్ రాజ్ స్వరాంజలి అధ్యక్షులు ఆదిరాల జయప్రభ, సయ్యద్ యాకూబ్, గాయకులు డి.చంద్రశేఖర్, మధుసూదనరావు అభినందనలు తెలిపారు. తండ్రి నందమూరి తారక రామారావు నుంచి నటనలో, సేవ చేసే గుణంలో రాజకీయ ప్రతిభగా వచ్చిన వారసత్వాలను పుణికిపుచ్చుకున్న ఆయన మరింత కీర్తిశిఖరాలు అధిరోహించాలన్నారు.

## బాపూజీ వర్ధంతి

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం మొవ్వ సెంటర్లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్రిటిష్ పాలకులపై ఆయన నిర్వహించిన అహింసా పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శనీయమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు యెండూరి జగన్మోహనరావు, మొవ్వ వాసవి క్లబ్ అధ్యక్షులు నంబూరి జగదీష్ కృష్ణ, వర్తక సంఘ అధ్యక్షులు నందిపాటి వెంకట నాగ రమేష్ తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

**కంచికచర్ల:** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు కంచికచర్లలో ఆర్యవైశ్య సంఘం, వాసవి యువసేన ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కంచికచర్ల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జిల్లా శ్రీనివాసరావు, ఊటుకూరి కుమార్, పెరుమాళ్ యశ్వంత్ మండల ఆర్యవైశ్య సంఘం వాసవి సేన నాయకులు కంచికచర్ల గాంధీ సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తాడి కొండ పవన్,గుండా దుర్గారావు, గుండా నాగేశ్వరావు, అత్తులూరి యాదగిరి నరసింహారావు,కొరివి కృష్ణ,ఊటుకూరు మనోజ్, జవాజి సత్యం,పమిడిమర్రి సీతారామయ్య, మిరియాల నరసింహారావు, పురుషోత్తం పాల్గొన్నారు.

**గంపలగూడెం:** తోట మూల గాయత్రి కాంప్లెక్స్ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం సాధించిన వారి ఆశయాలకనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజన్ లైఫ్ సొసైటీ అధ్యక్షులు మరియు గ్రూప్ సభ్యులు గద్దల ఆదాం, వనం నాగేశ్వరరావు, మెరుగు రంజిత్‌కుమార్, వేల్పుల కృష్ణారావు, బి.శ్రీనివాసరావు, కె.అంజిబాబు, కె.మహేష్ ,పుల్లయ, బాబు , జి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల పెంపకంపై యాజమాన్య పద్ధతులు

విశాలాంధ్ర - ఘంటసాల: ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రంలో మహిళా రైతులకు పెరటి కోళ్ల పెంపకంపై పాటించవలసిన యాజమాన్య పద్ధతులు, గుడ్ల ఎంపిక - పిల్లల ఉత్పత్తి గురించి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త, జి. కృష్ణవేణి తెలియజేశారు.

# కార్మికులకు జీతాలు, పీఎఫ్‌లు చెల్లించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర - గుడివాడ : ఖాళీ కడుపులతో రోగులకు సేవలు చేస్తున్న సఫాయి కాంట్రాక్టర్ గత 2 నెలల నుంచి జీతాలు చెల్లించకుండా తమతో పనులు చేయిస్తున్నారని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి శానిటేషన్ సఫాయి మహిళా కార్మి కులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం అన్నే నరసింహారావు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద ఏఐటీయూసీ అనుబంధ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యానియన్ శానిటేషన్ సఫాయి మహిళా కార్మికులు 2నెల జీతాలు చెల్లించాలని, గత 3యేళ్లుగా పీఎఫ్‌లు కడుతున్నట్లు కట్రాక్టర్ మోసం చేస్తున్ననట్లు వెంటనే వాటిని తమకు జమ చేయాలని సమ్మె చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు గుడపాటి ప్రకాష్ బాబు, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు, కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వం ఆసుపత్రుల కార్మికుల కాంట్రాక్టును చేస్తున్న కాంట్రాక్టర్ 2నెల నుండి జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. 16వేలు జీతం ఇస్తామని చెప్పి పీఎఫ్‌లు కడుతున్నట్లు మోసం చేసి రూ. 8వేలు మాత్రమే చెల్లిస్తున్నాడన్నారు. తక్షణమే బాకాయి ఉన్న 2నెల జీతాలు ఇవ్వాలని, పిఎఫ్‌లను కట్టించి, రూ.18వేలు జీతాలు చెల్లించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వడ్డాది రమణమ్మ, కనుమూరి విజలక్ష్మీ, వెల్పూల ధనలక్ష్మీ, మాతంగి మేరిమ్మ, దొండపాటి పద్మవతి, కోటేశ్వరమ్మ, థెరేజమ్మ, మణిమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మునికి ఘన నివాళి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని విస్స న్నపేటలో కాంగ్రెస్ నాయకులు గురు వారం నివాళులర్పించారు. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లోని గాంధీ, ఇందిర, రాజీవ్‌ల విగ్రహాలకు పూలమాలలు వేసి, వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డీసీసీ సభ్యుడు ఎల్.వి.వెంకట్రావు, మండల నాయకులు గోళ్ల గురునాథరావు, గుడ్డల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**పెడన:** జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని పట్టణ ఆర్య వైశ్య సంఘం మండల ఆర్యవైశ్య సంఘం సంయుక్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్ వాసవి ప్రార్ధన మందిరంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా మాట్లాడుతూ అందరూ మహాత్మ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చిట్టూరి పశుపతినాథ్ బాబు, కార్యదర్శి జవాజి నాగు, సభ్యులు కొల్లూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఆసుపత్రి సీఎంఎస్‌గా శ్రీనివాసు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ డివిజన్ రైల్వే హాస్పిటల్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ సిహెచ్ శ్రీనివాసు గురువారం రైల్వే ఆసుపత్రిలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం హాస్పిటల్‌లోని పలు విభాగాలను ఆయన పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## గాంధీక్షేత్రంలో బాపూజీ వర్ధంతి

విశాలాంధ్ర-అవనిగడ్డ: వివక్షకు గురవుతున్న నల్ల జాతీయులకు పోరాట స్ఫూర్తినిచ్చిన యోధుడు మహాత్మాగాంధీ అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం అవనిగడ్డ గాంధీక్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహాలకు వారు పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గాంధీ జీవిత చరిత్రపై వ్యాస రచన, దేశ భక్తి పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, కోడూరు మండల జనసేన అధ్యక్షులు మర్రె గంగయ్య, పార్టీ నాయకులు సిద్దినేని అశోక్ నాయుడు, సర్పంచ్ పంజ్రాజు లంకమ్మ ప్రసాద్, పాల్గొన్నారు. పోటీలను కూనవరెడ్డి చంద్రశేఖర్, గుడిసేవ విష్ణుప్రసాద్ పర్యవేక్షించగా, ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు

## ముదిరాజ్‌లకు ప్రాధాన్యత కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రకటించనున్న నామినేటె పదవుల్లో ముదిరాజ్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి కృష్ణమోహన్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు నారా లోకేష్, కేశినేని శివనాథ్ సమక్షంలో టీడీపీలో చేరామని తమకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీ మేరకు కూటమి విజయానికి తమవంతు కృషి చేశామని గుర్తు చేశారు. తమజాతి అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని ఉద్యోగ, ఉపాధి రంగాల్లో చేయూతనివ్వాలని కోరారు. నిధులు, పథకాలు, పదవుల్లో తమ వాటను కేటాయించాలని కోరారు.

## ఎస్టీయూ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండల ఎస్టీయూ ఆధ్వర్యంలో గురువారం 470 స్టడీ మెటీరియల్ పుస్తకాలను10వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. మండలంలోని 8 జిల్లా పరిషత్ పాఠశాలలు, ఒక ఎయిడెడ్ పాఠశాలలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని ఎస్టీయూ నాయకులు నిర్వహించారు. కూచిపూడి శ్రీ సిద్దేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులు (ఎఫ్ఎసి) గుంటూరు వెంకట సత్య ప్రసాద్ పర్యవేక్షణలో పుస్తకాలను అందజేశారు. అలాగే కాజ(51), కోసూరు(30), మొవ్వ జిల్లా పరిషత్ హై స్కూల్స్(137), పెదముత్తేవి ఓరియంటల్ హైస్కూల్(14) తోపాటు కూచిపూడి శ్రీ సిద్దేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో 27 మందికి ఈ పుస్తకాలను పంపిణీ చేశారు. అంతకు ముందుగా నిడుమోలు (36), చినముత్తేవి( 20), పెదసనగల్లు(37), భట్లపెనుమర్రు(39) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎస్టీయూ జిల్లాఆర్థిక కార్యదర్శి కొంతం మాధవరావు, మండల శాఖ అధ్యక్షులు ముసిబోయిన శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మాదివాడ వెంకట శ్రీనివాసులు, కార్యదర్శితుంగల శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శిటి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అధ్వర్యంలో గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర - గుడివాడ : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక గాంధీ మండపంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన నాయ కులు బూరగడ్డ శ్రీకాంత్, సాయన రాజేష్, దేవస్థానం ఈవో యార్లగడ్డ వాసు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, టిడిపి నాయకులు కొడాలి రామరాజు, కొత్త వీరయ్య, చేకూరు జగన్మోహనరావు, కడియాల గణేష్, షేక్ ఇబ్రహీం, కొత్త మురలి, షేక్ జానీ, కూటమి నాయకులు, పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమీషనర్ పి.శ్రీనివాసరావు, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అద్భుతమైన పనితీరు కలిగిన శక్తి పంప్స్

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : శక్తి పంప్స్ (ఇండియా) లిమిటెడ్ డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసికం తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాలను ప్రకటించిందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. శక్తి పంప్స్ (ఇండియా) లిమిటెడ్ చైర్మన్ దినేష్ పాటిదార్, కంపెనీ పనితీరుపై మాట్లాడుతూ "మా కంపెనీ ప్రతిష్ఠాత్మకమైన "గ్రేట్ ప్లేస్ టు వర్క్" సర్టిఫికేషన్‌ను సంపాదించిందని పంచుకోవడానికి నేను సంతోషంగా ఉన్నానన్నారు. ఇది మా బలమైన మరియు ప్రేరేపిత బృందానికి నిదర్శనమన్నారు. ఇది కంపెనీ స్థిరమైన వృద్ధికి దోహదపడిందన్నారు. ఆర్డర్‌ల అమలు కార్యాచరణ సామర్థ్యాల పెరుగుదల ద్వారా కంపెనీ బలమైన మొత్తం ఆర్థిక పనితీరును అందించిందన్నారు. దీని ఫలితంగా గణనీయమైన మార్జిన్ విస్తరణ కూడా జరిగిందన్నారు. రూ. 750 బిలియన్ల పెట్టుబడి వ్యయంతో మద్దతు ఇవ్వబడిన పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన" వంటి ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా బలోపేతం చేయబడిన సౌర పెరుగుదల ఒక ఆశాజనక అవకాశాన్ని అందిస్తుందన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల కోసం ఎలక్ట్రిక్ మోటార్లు %ఉ% కంట్రోలర్ల తయారీలోకి ప్రవేశించడం ద్వారా మేము వ్యూహాత్మకంగా మా వ్యాపార నమూనాను వైవిధ్యపరిచామన్నారు. మా ఎగుమతి వ్యాపారం కూడా బలమైన పనితీరును అందించిందన్నారు.

## ఆహార నాణ్యతలో రాజీపడొద్దు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అన్న క్యాంటీన్లలో ఆహార నాణ్యతలో ఎలాంటి రాజీపడొద్దని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక భవానీపేట, గులాబీతోటలోని అన్నా క్యాంటీన్ల నిర్వాహణను కమిషనర్ గురువారం పరిశీలించారు. మెనూకు తగ్గట్టుగా ఆహారం పెడుతున్నదీ లేనిది, నాణ్యత ఎలా ఉంది, అన్న క్యాంటీన్‌లో సమయానికి ఆహారం అందుతుందా, డబ్బులు ఎంత చెల్లిస్తున్నారు? ఆయా విషయాలపై స్థానికులను ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్న క్యాంటీన్లను పర్యవేక్షిస్తున్న నోడల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు నాణ్యతను, పరిశుభ్రతను పరిశీలిస్తుండాలని ఆదేశించారు. ఈపర్యటనలో సీఈ శ్రీనాథ్‌రెడ్డి, ఇంచార్జి సీఎంవోహెచ్ డా.సురేష్‌బాబు, ఎస్ఈ సత్యకుమారి, ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, హార్టికల్చర్ డీడీ రామ్మోహన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర



## దేవరకోటలో పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఘంటసాల: మండల కేంద్రమైన దేవరకోట గ్రామంలో కెవికె సమన్వయకర్త డా. డి.సుధా రాణి ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మండల పశు వైద్యాధికారి డా.పిన్నమనేని మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఉచిత పశు వైద్య శిబిరాలను పశు పోషకులు ఉపయోగించు కోవాలని కోరారు. పాడి పశువులు, గొర్రెలు, కోళ్ళకు పలు రకాల వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. రైతులకు మినరల్ మిక్చర్, నట్టల నివారణ, వ్యాధి నిరోధక టీకాలు అందజేశారు. కెవికె శాస్త్రవేత్తలు జె.యశ్వంత్ కుమార్, డా.బి. నవీన్, సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-పెదపారుపూడి: మండలంలోని వానపా ముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 24 మంది విద్యార్థులకు పబ్లిక్ యుటిలిటీ ట్రస్ట్ (మార్పు ట్రస్ట్) అధినేత రావూరి సాదిక్, తమ సొంత నిధులు 10,000 రూపాయలు వెచ్చించి గురువారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రరావు, గ్రామ పెద్దలు రావూరి చిన్న కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## గాంధీజీకి ఘన నివాళి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా హెల్పింగ్ టుగెదర్ వాకర్స్ అధ్యక్షులు డాక్టర్ కోరంగి నాగమల్లేశ్వరి గురువారం సత్యనారాయణపురంలో ఆంధ్రరత్న పార్క్ సమీపంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ సత్యం, అహింసంతో పాటు మానవాళికి ఆయన చేసిన సేవలు భవిష్యత్ తరాలకు నిత్యం స్ఫూర్తినిస్తూనే ఉంటాయని తెలి పారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్.షఫీవుల్లా, క్లబ్ సభ్యులు కే.హేమంత్ రావు, అదనపు క్యాబినెట్ కోశాధికారి డాక్టర్ బ్రహ్మదేశం వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్, వీఆర్వోలకు రిమాండ్.

విశాలాంధ్ర- కంచికచర్ల: కౌలు రైతు నుండి రూ.30 వేలు లంచం తీసుకుంటూ ఏసిబికి పట్టుబడిన కంచికచర్ల తహసిల్దార్ పి.జాహ్నవికి కోర్టు రెండు వారాల రిమాండ్ విధించింది. ఏసీబీ అధికారులు కంచికచర్ల తహసిల్దార్ కార్యాలయం హాలో పై బుధవారం సాయంత్రం ఆకస్మిక దాడులు నిర్వహించి తహసిల్దార్ జాహ్నవితో పాటు వీఆర్వో రామారావును,కంచికచర్ల మండలం పరిటాల గ్రామానికి చెందిన కౌలు రైతు మాగంటి కోటేశ్వరరావు నుండి 30 వేల రూపాయలు లంచం తీసుకుంటుండ గా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న సంగతి విధితమే.దీనిపై సమగ్రంగా విచారణ జరిపిన ఎ సి బీ అధికారు లు లంచం తీసుకున్న సొమ్ముతో సహ తహసిల్దార్,విఆర్ఓను అదుపులోకి తీసుకొని గురువారం విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు. తాహసిల్దార్ కార్యాలయం పై దాడులు నిర్వహించిన ఏసిబి అధికారులు గురువారం ఉదయం 6 గంటల వరకు కంచికచర్ల తాహసిల్దార్ కార్యాలయంలోనే విచారణ కొనసాగించారు. అనంతరం ఇరువురిని ఏసీబీ అధికారులు విజయవాడ ఇంచార్జ్ ఏసీబీ కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించారు.అనంతరం తాహసిల్దార్ విఆర్ఓ లను విజయవాడ సబ్ జైలులో వశపరిచినట్లు ఏసిబి అధికారులు తెలిపారు.

## మహాత్ముని స్ఫూర్తితో దేశసమైక్యతకు కృషి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చల్లపల్లి: మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకుని దేశ సమైక్యతకు కృషిచేయటమే నేటితరం యువత కర్తవ్యం కావాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం చల్లపల్లి గాంధీజీ స్మృతివనంలో గాంధీ వర్ధంతి జరిగింది. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బుద్ధప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. కుల, మత, ప్రాంత అభిమానాలు పెచ్చుమీరుతున్న నేపథ్యంలో మహాత్మాగాంధీ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతావాదులుగా నిలవాలని పిలుపునిచ్చారు. తొలుత గాంధీజీ అతిపెద్ద విగ్రహానికి ఎమ్మెల్యే పుష్పాంజలి ఘటించారు. ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీలు మోర్ల రాంబాబు, పిట్టు వెంకటేశ్వరమ్మ, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్‌కుమార్, ఎంపిటీసీలు పైడిపాములు స్వప్న, మాలెంపాటి శ్రీనివాసరావు, రాజులపాటి అంకమ్మ, షేక్ నబీఘోరీ, మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, బోలెం నాగమణి, రావి చిట్టి, చంద్ర వెంకటేశ్వరరావు, మోర్ల శివ, అడపా రాంబాబు, జివి.తాతారావు, వరదా హరిగోపాల్, వివిధ పార్టీల నేతలు, వార్డు సభ్యులు, విజయా అకాడమీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. చల్లపల్లి ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో శ్రీఆర్యవైశ్య సంఘ భవనంలో గాంధీజీకి నివాళులు అర్పించారు.

## ఉపాధ్యాయ సంఘం గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - చల్లపల్లి: తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం కేలండర్, డైరీ లను ఎంఎల్‌ఏ మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నం సంఘ సభ్యులు చేయాలని పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కైతేపల్లి దాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పంచాయి లో ఒక మోడల్ స్కూల్, తరగతికి ఒక ఉపాధ్యాయుడు అనే కాన్సెప్టును తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం స్వాగతిస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్.నరసింహారావు, తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా కమిటీ జనరల్ సెక్రటరీ పి.కృష్ణ కుమారి, చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు మోర్ల రాంబాబు, అవనిగడ్డ నియోజక వర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు దిరిశం వెంకట్రావు. కూటమి నాయకులు అడపా రాంబాబు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ పరిశీలన

విశాలాంధ్ర-పెదపారుపూడి: ఫిబ్రవరి 27వ తేదీన జరగబోతున్న కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పెదపారుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్ నెంబర్ 150ను స్థానిక తహసిల్దార్ వై రంగారావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించుటకు అన్ని విధాలుగా పటిష్ట చర్యలు తీసుకోవడమైనదని ఆయన అన్నారు. మండలంలో 483 పురుష ఓటర్లు, 339 మహిళా ఓటర్లు మొత్తం 882 ఓటర్లు ఓటు వేయవలసి వస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఈవోపీఆర్డి వంగా శ్రీనివాస్ (వంశీ) పాల్గొన్నారు.

## మున్సిపల్ సమావేశం వాయిదా

విశాలాంధ్ర-పెడన : జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు కావడంతో గురువారం జరగవలసిన పెడన మున్సిపల్ సమావేశాన్ని వాయిదా వేసినట్లు చైర్ పర్సన్ కటకం నాగ కుమారి తెలిపారు. మళ్లీ సమావేశం ఏర్పాటు చేసే తేదీని సభ్యులకు అధికారులకు ముందుగానే తెలియపరుస్తామని సూచించారు.

## ఎన్నికల హామీలపై చేతులెత్తేసిన చంద్రబాబు: కైలే

విశాలాంధ్ర-పమిడిముక్కల: ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అధికారం లోకి రాకముందు ఎన్నికల సమయంలో అనేక హామీలు, పథకాలను ప్రకటిస్తూ ప్రజలను మోసం చేశారని, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలపై చెతులెత్తేశారని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ విమర్శించారు. గురువారం పామర్రులోని వైసిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను నిలువునా దగా చేస్తున్నారని తన అసమర్థతను గత ప్రభుత్వంపై నెట్టివేస్తూ నిందలు వేస్తున్నారని అన్నారు. మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై రోజుకో రకంగా మాట్లాడుతున్నాడని నీతి అయోగ్ లెక్కలు తనకు అనుకూలంగా మలచుకున్నారని తెలిపారు. గతంలో చంద్రబాబు అధికారం నుంచి దిగి సమయంలో రాష్ట్ర ఖజానాలో రూ.100 కోట్లు మిగిల్చారని మా నాయకుడు జగన్మోహన్రెడ్డి దిగే సమయంలో ఖజానాలో రూ.5000 కోట్లని న్యాయం ఎక్కడని ప్రజలే గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసరి అశోక్ కుమార్,ఆరేపల్లి శ్రీనివాస రావు ఆరుమళ్ళ రమాదేవి శ్రీనాథ రెడ్డి పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వక్ఫ్ భూముల లీజు వేలం రద్దు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: పెనమలూరు మండలంలోని వక్ఫ్ బోర్డు భూముల లీజు కోసం శుక్రవారం నిర్వహించాల్సిన వేలం పాటను రద్దు చేసినట్లు తహశీల్దారు గురువారం ప్రకటించారు. కృష్ణా- గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున వేలంపాటను వాయిదా వేసినట్లు వెల్లడించారు. మరోవైపు ఈ వేలంపాటను వాయిదా వేయాలని తొమ్మిది మంది గురువారం హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా, విచారించిన న్యాయస్థానం... వేలంపాట నిర్వహించాలని, అయితే లీజు ఎవరికి ఖరారు చేశారనే విషయాన్ని వెల్లడించవద్దని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

**అక్రమంగా ప్రవేశిస్తే చర్యలు: అజీజ్**

మరోవైపు లీజుకు ఇచ్చేందుకు వేలం పాట కోసం ప్రకటన ఇచ్చిన వక్ఫ్ భూముల్లోకి ఎవరైనా అక్రమంగా ప్రవేశిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత వేలంపాట నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## జాతిపితను స్మరించుకోవడం మన బాధ్యత



విశాలాంధ్ర-మచిలీపట్నం: అజ్మీర్ బాబా సేవా సమాజం ఆధ్వర్యంలో స్థానిక వల్లే గూడెంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని గురువారం నిర్వహించారు. వైజె మెన్ అధ్యక్షులు సయ్యద్ పీర్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుంచి భారతదేశానికి స్వతంత్రం సాధించిన నాయకులలో అగ్ర గణ్యులు అని కొనియాడారు. ఆయనకి ప్రీతికరమైన కీర్తన రఘుపతి రాఘవ రాజారాం పతీత పావన సీతారాం ఈశ్వర్ అల్లా తేరే నామ్ అనే కీర్తనను అందరూ ఆలపించాలని ఆయన కోరుకునే వారన్నారు. ఎప్పటికీ ప్రతి భారతీయుడు గుండెల్లో ఆయన ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ బాజీ, శ్రీనివాస్ అమన్,షారుక్, ఫర్హాన్ ,సోహెల్, ఇస్మాయిల్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఏసీపీ

విశాలాంధ్ర-నందిగామ: ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పత్రికలు తమ పాత్ర పోషిస్తాయని నందిగామ ఏసీపీ తిలక్ అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో విశాలాంధ్ర జాతీయ దినపత్రిక 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర జాతీయ దినపత్రిక ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల్లో ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర రిపోర్టర్ ఘంటా వీరభద్రరావు, 11వ వార్డు టిడిపి ఇన్చార్జి కొప్పాకుల శ్రీనివాసరావు, అనాసగరం టిడిపి నాయకులు రవి కుమార్, బండ్లమూడి మాధవ్ రావు పాల్గొన్నారు..

## టీడీపీలోకి వైసీపీ కౌన్సిలర్

విశాలాంధ్ర-నందిగామ: ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేందుకు వైసీపీ నేతలు ఆసక్తి చూపిస్తున్నారని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. గురువారం 18వ వార్డు కౌన్సిలర్ బందారు గంగమ్మ టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా రంజిక పాలన కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, 18 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ తోటకూర సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ సెల్

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రజా సమస్యలు పరిష్కారానికి నియోజకవర్గ పరిధిలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే వర్ల కుమార రాజా అన్నారు. గురువారం పామర్రులో కూటమి కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ నిర్వహించి పలు సమస్యలపై దరఖాస్తులు తీసుకున్నామన్నామని అన్నారు. ఈ సందర్భంగా ఇళ్ళ పట్టాలు, పెన్షన్లు,గృహ నిర్మాణ దరఖాస్తులు, సియంఆర్ఎఫ్ సహాయానికి ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాల వారీగా పరిశీలించి పరిష్కరిస్తామని వర్ల తెలిపారు. కృష్ణాజిల్లా ప్రాజెక్టు కమిటీ వైఎస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ జనసేన నాయకులు తాడిశెట్టి నరేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌ను అమలు చేయండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : కృష్ణా- గుంటూరు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఎన్నికల కోడ్ అమలో ఉన్న నేపథ్యంలో జాతీయ నాయకులను మినహాయించి, రాజకీయ నాయకుల విగ్రహాలను కప్పివేయాలని, ఫ్లెక్సీలు, బ్యానర్లు తక్షణమే తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ గురువారం ఓ ప్రకటనలో ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్‌ను అమలు చేసేందుకు ముందుకు రావాలని తెలిపారు.

## కోడ్ అమలుతో ఫ్లెక్సీలకు చలనం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: శాసనమండలి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున మండలంలో ఎక్కడా రాజకీయ నాయకులకు సంబంధించిన ఫ్లెక్సీలు ప్రదర్శించరాదని ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు తెలి పారు. వెంటనే రహదారి మార్జిన్లలో, గ్రామాల కూడ ళ్లలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించాలని పేర్కొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-బొల్లాపల్లి : పాడి రైతులందరూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని పశు సంపద అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాస మూర్తి అన్నారు. మండలంలోని పలుకూరు గ్రామంలో ఉచిత పశుఆరోగ్య శిబిరాన్ని గురువారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాస మూర్తి పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుపోషకుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించేందుకు గోకులం, బహువార్షిక పశుగ్రాస క్షేత్రాలు, పశు బీమా, పెట్టుబడి రాయితీపై సరఫరా, పశుకిసాన్ క్రెడిట్ కార్డులు, సంచార పశుఆరోగ్య సేవా వాహనాలు, లింగ నిర్ధారిత వీర్యం, పిండ మార్పిడి పరిజ్ఞానం వంటి పథకాలను అమలు చేయటం జరుగుతోంద న్నారు. పశువులలో జలగ వ్యాధి నివారణ మందులు వాడకం ద్వారా పాల దిగుబడి పెంపొందే అవకాశాలు ఉన్నాయన్నారు. లేగ దూడలలో ఏలిక పాముల నివారణ ద్వారామరణాలు అరికట్ట వచ్చన్నారు. పశువైద్య సిబ్బంది వేల్పురి వెంకటకృష్ణ, పాడి రైతులు, గ్రామస్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ లీక్... భయభ్రాంతుల్లో ప్రజలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణంలోని గురువారం డిపో రోడ్డు సమీపంలో గల గ్యాస్ గోడౌన్ వద్ద ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ లీక్ అవ్వడం వలన ప్రజలు భయభ్రాంతులకు గుర య్యారు. ఆ ప్రాంతంలో చుట్టు పక్కల అనేక సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ప్రభుత్వ కార్యాలయాలు ఉండడం గమనార్హం. గ్యాస్ గోడౌన్ వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆప్రాంత వాసులు వాపోతున్నారు. ఆ ప్రాంతంలో ఉన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. జనవివాసాలు లేని ప్రాంతాలకు తరలించాలని ప్రజలు, ఆప్రాంత ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాల యాల వారు వాపోతున్నారు. ఇదిలా ఉండగా మంగళగిరి పట్టణంలోని పలు ప్రాంతాలలో అనధికారికంగా రీఫిలింగ్ పాయింట్లు నడుస్తు న్నాయి. అనేకసార్లులీకేజీ అయిన ఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. సివిల్ సప్లై అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. నేపథ్యంలో ప్రమా దాలు జరగక ముందే ఇలాంటి పాయింట్లపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## తహసీల్దార్‌గా ధనలక్ష్మి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల తహసీల్దార్‌గా ధనలక్ష్మి గురువారం బాధ్య తలు చేపట్టారు. ఆమె గతంలో నాదెండ్ల మండలంలో డిప్యూటీ తహశీల్దార్‌గా పని చేశారు. పదోన్నతిపై పెదకూరపాడు తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. వీఆర్‌ఏల సంఘం అధ్యక్షులు బందగి సాహెబ్ ఆధ్వర్యంలో పలువురు వీఆర్‌ఏలు మర్యాద పూర్వకంగా నూతన తహసీల్దార్‌ను సత్కరించారు. రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్నాడు ప్రాంతంలో పొగాకు సాగు

విశాలాంధ్ర-దాచేపల్లి: పల్నాడు ప్రాంతంలో మరో వాణిజ్య పంట పొగాకు సాగవుతోంది. గుంటూరు ఐటీసీతో పాటు వివిధ కంపెనీల అనుమతితో దాచేపల్లి, గురజాల ప్రాంత రైతులు కొత్తగా పొగాకును కూడా పండిస్తున్నారు. బీడీలు, సిగరెట్లలో ఉపయోగించే నాటు పొగాకును (వైట్ బర్లీ) సాగు చేస్తున్నారు. భట్రుపాలెం, బూదవాడ, మాదినపాడు, గోగులపాడు తదితర గ్రామాల్లో రైతులు 100 ఎకరాలకు పైగా పొగాకును పండిస్తున్నారు. పత్తి, మిర్చి, కంది తదితర పంటల తరహాలోనే దీనికిమెట్ట పొలం అవసరం. నాలుగు నెలల పంట కావడంతో గతేడాది నవంబరు నెలలో వేశారు. దీనిలో భాగంగానే బూదవాడకు చెందినమీసాల జీవయ్య, నర్సమ్మ దంపతులు ప్రయోగాత్మకంగా ఎకరా పొలంలో నాటు పొగాకును సాగు చేస్తున్నారు. మిరప నారు తరహాలోనే ఈ పొగాకు నారును కూడా వినుకొండ ప్రాంతం నుంచి తీసుకొచ్చి నాటి కష్టపడి పండిస్తున్నారు. పెట్టుబడి ఎకరాకు దాదాపు రూ. లక్ష అవుతుంది. మిర్చికోతల తరహాలోనే దశలవారీగా పంట చేతికి వస్తుంది. పచ్చి పొగాకు కాడలను కల్లాల్లో ఎండ బెడతారు. ఆరిన పొగాకు కాడలను బస్తాలకు ఎత్తి నిల్వ పెడతారు. ఆ తర్వాత సంబంధిత ఐటీసీ లేదాఇతర కంపెనీలకు చెందిన అధికారులు వచ్చి సరకును తీసుకెళ్తారు. ఫిబ్రవరి తర్వాత లాభనష్టాల అంచనా వ్యయం తెలుస్తుందని రైతు మీసాల జీవయ్య చెప్పారు. అదేవిధంగా పూల సాగుకు పెట్టింది పేరు దాచేపల్లి. పొందుగల, తక్కెళ్ళపాడు, నారాయణపురం, దాచేపల్లి తదితర ప్రాంతాల్లో రైతులు పూల సాగు చేస్తున్నారు. దాచేపల్లి, నడికూడి, కాట్రపాడు, భట్రుపాలెం గ్రామాల పాడు తదితర గ్రామాల్లో దోస, బెండ, మునగ, గోంగూర, కాకర, టమోటా, పచ్చి మిర్చి, ఆకుకూరలను పండిస్తున్నారు. పండ్ల తోటల్లో నిమ్మ, బొప్పాయి, అరటి, మామిడి, పుచ్చ కాయ, డ్రాగన్ ఫ్రూట్‌తో పాటు ఇతర రకాల పండ్లను కూడా పండిస్తున్నారు. ఇవన్నీ కూడా స్థానిక మార్కెట్‌తో పాటు గుంటూరు, మిర్యాలగూడ, నల్గొండ, హైదరాబాద్ తదితర మండీలకు రైతులు తీసుకెళ్ళి విక్రయించి ఆశించిన లాభాలు గడిస్తున్నారు.

## కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు ఆధ్వర్యంలో రైతుల సదస్సు

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాలలో పసుపు మార్కెట్ యార్డ్ నందు గురువారం కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు ఆధ్వర్యంలో రైతుల సదస్సు నిర్వహించారు. తెనాలి శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమా వేశానికి ముఖ్యఅతిథిగా బ్యాంకు ఎండి వేణు గోపాల్ రెడ్డి హాజరయ్యారు. తొలుత వచ్చిన అతిథులకు బ్యాంకు సిబ్బంది పుష్పగుచ్చాలను అందించి స్వాగతం పలికారు. అనంతరం వచ్చిన అతిథులకు సన్మానం చేశారు. అదే విధంగా రైతులు అల్లం శెట్టి శ్రీనాథ్ దంపతులు, పరు చూరి శ్రీనివాసరావు, తోడేటి జాన్సన్‌లకు సన్మానాలు చేసి, బహుమతులను అందించారు. కార్యక్రమంలో నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ జి.శరత్ బాబు, ఏపీ స్టేట్‌వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌జీఎం డి.చంద్రశేఖర్, జిల్లా ఆర్ఎం జె.హరిప్రసాద్, తెనాలి బ్యాంక్ మేనేజర్ సిహెచ్. నాగరాజు, బ్యాంకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఏజీపీ ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావుకు ఏఐసీసీ నాయకుల సన్మానం

విశాలాంధ్ర-వినుకొండ : సహోదర ప్రేమ కలిగిన వ్యక్తి ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు అని ఏఐసీసీ అధ్యక్షులు డేవిడ్ పాస్టర్ అన్నారు. వినుకొండ, పాస్టర్స్ కాలనీ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతగా ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ఏఐసీసీ నాయకులు ఏజీపీ ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావును సన్మానించారన్నారు. చీఫ్ విప్, స్థానిక శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆర్థిక సాయం, ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు సహకారంతో వినుకొండలో పాస్టర్స్‌కాలనీ ఏర్పాటు జరిగిందని ఏఐసీసీ నాయకులు అన్నారు. ఏజీపీకి శాలువ, పూల బొకేతో సత్కరించి అనంతరం ప్రార్థించి ఆశీర్వదించారు. ఏఐసీసీ నాయకులు జె.బుజ్జిబాబు, టి.ప్రభుదాస్, కే.సుదర్శనం, సువర్ణరాజు, వై యేసుపాదం, ఆశీర్వాదం, మోషే, ఇస్సాకులాజరు మరియదాసు పాల్గొన్నారు.

## వైసీపీ తప్పుడు ప్రచారాల్ని తిప్పికొట్టండి : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయటం లేదని వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొంటూ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల గురించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల పేరుతో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశాడని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి తన దోపిడితో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఎంత హీన స్థితికి దిగజార్చాడో నీతిఆయోగ్ నివేదిక స్పష్టం చేసిందన్నారు. జగనన్న తోడు ఎన్నికల ముందు అమలు చేశారని ఇవన్నీ వైసిపి వైసీపీ నేతలు గుర్తుపెట్టుకొని మా సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి మాట్లాడితే బాగుంటుంది అని హితవు పలికారు.

## వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఈదులమూడి డేవిడ్ రాజు

విశాలాంధ్ర-తాడేపల్లి : వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఈదులమూడి డేవిడ్ రాజు నియమితులైన సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డిని గురువారం ఈదులమూడి డేవిడ్ రాజు, పట్టణ కన్వీనర్ బుర్రముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి, ఇతర నాయకులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ తాడేపల్లి రూరల్ పార్టీ నాయకులు పాటిబండ్ల కృష్ణమూర్తి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, గుంటూరు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మేకా వెంకటరామిరెడ్డి, తాడేపల్లి పట్టణ ఎస్సీ సెల్ కన్వీనర్ బాలసాని దేవ సుందరం(అనిల్), నాయకులు దర్శ రమేష్, సిహెచ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం నుంచి ఏడుగురుకి జిల్లా పదవులు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పదవులు నూతనంగా ఆ పార్టీ అధిష్టానం పలువురికి కేటాయించింది. మంగళగిరి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుడు హనుమంతరావు పదవులను గురువారం వెల్లడించారు. మాజీ ఎంపీపీ పచ్చల రత్నకుమారి జిల్లా ఉపాధ్యక్షురాలు, ఈదులమూడి డేవిడ్ రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి, దామర్ల కుబేర స్వామి జిల్లా ఆర్గనైజర్ కార్యదర్శి, సింకా గంగాధర్‌రావు జిల్లా ఆర్గనైజర్ కార్యదర్శి, మల్లారపు సుధారాణి జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి, మహమ్మద్ బాజీ షాహిద్ జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి, కసినేడి బాజీ గంగాధర్ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా జిల్లా పార్టీ నియమించిందని, మంగళగిరి నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కృషి చేయాలని సమయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు.

## పెనుమాకలో కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర-తాడేపల్లి : స్థానిక పారిశుధ్య సమస్యల పరిష్కార చర్యల్లో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలోని తాడేపల్లి పెనుమాక గ్రామంలో గురువారం తెల్లవారుజామున నగరపాలక సంస్థ కమిషనర్ అలీం భాషా ఆకస్మికంగా పర్యటించి స్థానికంగా ఉన్న రోడ్లు, మురుగు కాలు వల పారుదల సౌకర్యం తది తర అంశా లను పరిశీలించారు. గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## తల్లిదండ్రుల చెంతకు ముగ్గురు పిల్లలు

విశాలాంధ్ర-దాచేపల్లి: కేసానపల్లి ఎస్సీకాలనీకి చెందిన ముగ్గురు బాలురు బుధవారం ఇళ్ళ నుంచి వెళ్ళిపోయారు. దాంతో తల్లిదండ్రులు పోలీసుల సహకారంతో అందరూ కలిసి వెతికారు. తెలంగాణలో ఉన్న ముగ్గురు పిల్లలను పోలీసులు తీసుకొచ్చి గురువారం రాత్రి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎస్సైలు సౌందర్ రాజన్, పాపారావుతో పాటు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## కరాటే బెల్ట్ టెస్ట్ నిర్వహణ

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో వినుకొండ నియోజకవర్గ స్థాయిలో కరాటే బెల్ట్ టెస్టు నిర్వహించనున్నట్లు స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఇన్నా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కరాటే బెల్ట్ టెస్టు జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నట్లు కరాటే మాస్టర్ షేక్ ఖాజా మొహి ద్దీన్ తెలిపారు. ఈ కరాటే బెల్ట్ టెస్ట్ నేషనల్ కరాటే కోచ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కరాటే అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డి.ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నట్లు, అంతేకా కుండా వారు ఎగ్జామినర్‌గా వ్యవహరించబోతున్నారని తెలిపారు. ఈ కరాటే బెల్ట్ కాంపిటీషన్‌లో యెల్లో, ఆరంజ్, గ్రీన్, బ్లూ, బ్రౌన్ బెల్ట్ టెస్టులు ఉంటాయని తెలిపారు. ఆసక్తి కలిగిన కరాటే క్రీడాకారులు ఆధార్ జిరాక్స్ కాపీ, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని ఫిబ్రవరి 2న గుడ్ షెఫర్డ్ స్కూల్కి ఉదయం 9 గంటలకు రావాలని కోరారు. వివరాలకు 9700380716 నంబర్‌ను సంప్రదిం చాలన్నారు.

## కళాశాలలో బ్రిడ్జి కోర్సు ప్రారంభం

విశాలాంధ్ర-మాచర్ల: ఈ నెల 22 నుంచి ఫిబ్రవరి 21వ తేదీ వరకు మాచర్ల ఆర్.ఐ.టి.ఐ కళాశాలలో బ్రిడ్జ్ కోర్సులకు దరఖా స్తులు కోరనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.ఎస్.వి ప్రసాద్ బాబు తెలిపారు. గురువారం ప్రిన్సిపాల్ ప్రసాద్ బాబు విలేకరులతో మాట్లాడుతూ పాలిటెక్నిక్ 2వ సంవత్సరం విద్యార్థులు, ఐ.టి.ఐ రెండేళ్ళ కోర్సు పూర్తిచేసిన వారికి బ్రిడ్జి కోర్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల బోధించబడునన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలతో కాలనీలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు హాజరు కావాలన్నారు.

# సేవా సంస్థలకు తగిన సహాయసహకారాలు అందిస్తాం..

**విశాలాంధ్ర-చిలకలూరిపేట:** రాష్ట్రాభివృద్ధి, సమాజసేవలో భాగస్వాములు కావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుపై కార్పొరేట్ కంపెనీలు, సేవాసంస్థలు, ఎన్నారైలు ఆలోచించాలని, ఒయాసిస్ వంటి స్వచ్ఛంద సేవా సంస్థలు సమాజసేవలో ముందుండటం నిజంగా అభినందనీయమని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం రాత్రి పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ 18వ వార్షికోత్సవ వేడుకల్లో ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయ లతో కలిసి ముఖ్యఅతిథి హోదాలో పుల్లారావు పాల్గొన్నారు. ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉండి, సేవాభావం కలిగిన కొందరు మహిళల్ని ఏకం చేసి, ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ను ఏర్పాటుచేసిన ప్రముఖ వైద్యురాలు కందిమళ్ల జయమ్మ అభినందనీయురాలన్నారు. సంస్థ కార్యకలాపాలకు తాను, ఎంపీ కృష్ణ దేవరాయలు తగిన సహాయసహకారాలు అందించడానికి ఎప్పుడూ సిద్ధమేనని పుల్లారావు స్పష్టం చేశారు. ఓయాసిస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ట్రై సైకిళ్లు, కుట్టు మిషన్లో, అందజేశారు. జన సేన ఇంచార్జి తోట రాజా రమేష్, ఓయసీస్ సెక్రెటరీ కరణం విజయలక్ష్మి, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరిముల్లా, ఆర్గనైజింగ్ సభ్యులు తదితులున్నారు.

## న్యాయమూర్తి అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు

**విశాలాంధ్ర-రెంటచింతల:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి పై న్యాయమూర్తి రామకృష్ణ అనుచిత వ్యాఖ్యలతో దూషించి అగౌరపరిచారని స్థానిక పోలీస్ స్టేషన్ లో టీడీపీ నేతలు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్ లో ఎస్సై నాగార్జునకు ఫిర్యాదు చేసిన మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ అధ్యక్షుడు మామిడి రవి, పెద్ద సామియేల్ మాట్లాడుతూ మహిళను అసభ్య పదజాలంతో దూషించిన రామకృష్ణపై మహిళా రక్షణ, భద్రత చట్టాల ప్రకారం కఠినంగా శిక్షించాలని కోరుతూ ఫిర్యాదు అందజేయగా, ఫిర్యాదును పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారన్నారు.

**ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**

FEDBANK FINANCIAL SERVICES LIMITED

రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71ఏ, పొవై, పాస్పోలి, ముంబై-400087

**స్వాధీనత ప్రకటన**

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారియైన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2022) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు :- **(1) ఎం/ఎస్. ఖాదర్ డెయిరీ ఫామ్ (రుణగ్రహీత), (2) శ్రీ షేక్ ఖాదర్ మస్తాన్ తండ్రి షేక్ చిన మస్తాన్ (సహ-రుణగ్రహీత) (3) శ్రీమతి షేక్ సైదాబీ తండ్రి షేక్ నన్నే సాహెబ్ (సహ-రుణగ్రహీత) (4) శ్రీ షేక్ గోపి తండ్రి ఖాదర్ మస్తాన్ షేక్ (సహ-రుణగ్రహీత)** లకు నోటీసులో ప్రస్తావించిన మొత్తం బకాయి రుణఖాతా **FEDVIJSTL0508933** నందు ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృచ్ఛిక ఖర్చుల వగైరాలతో కలిసి తేదీ: **16.01.2024 నాటికి రూ. 24,18,376/- (ఇరవై నాలుగు లక్షల పద్దెనిమిది వేల మూడువందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే)** లను నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తేదీ : 16.01.2024 న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలు మరియు హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు నిబంధనల్లో తెలిపిన నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించిన ఆస్తిని **తేదీ: 29 జనవరి, 2025** న లాంఛనప్రాయంగా స్వాధీనపర్చుకొనడమైందని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని మరియు ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు, ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృచ్ఛిక ఖర్చుల వగైరాలతో కలిసి **తేదీ: 16.01.2024 నాటికి రూ. 24,18,376/- (ఇరవై నాలుగు లక్షల పద్దెనిమిది వేల మూడువందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే)** ల కొరకు **ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** చార్జికి లోబడి వుందునని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/ సహ-రుణగ్రహీత(లు)/హామీదారు మరియు సాధారణప్రజలను హెచ్చరించడమైనది.

హామీగా పెట్టిన ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**షెడ్యూల్-1**

**తనఖా పెట్టిన ఆస్తి వివరాలు**

గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, చిన్నపలకలూరు శివారు, మల్లవరం గ్రామ పంచాయతీ ఏరియా, చిన్నపలకలూరు డి.నం.235/బి, ఎసి 2-80 సెంట్లలో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు గల ఆర్‌సిసి భవనంతో పాటు 113 చదరపు గజాల విస్తీర్ణపు ఆస్తి. **హద్దులు:** తూర్పు: బజారు, దక్షిణం: బత్తుల కోటిరెడ్డి ఆస్తి, పడమర: ఉడుముల రాజారెడ్డి ఆస్తి, ఉత్తరం: సోడారపు సూరి ఆస్తి, పై సరిహద్దుల పరిధిలో ఎస్.సి.నం. 00524,00525తో ఉన్న ఆర్‌సిసి డాబా ఇల్లుతో 113 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం. **శ్రీ షేక్ ఖాదర్ మస్తాన్ సొంత ఆస్తి**

సం/- (అధీకృత అధికారి)
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

ప్రదేశము : గుంటూరు
తేదీ : 31-01-2025

# జాతిపిత మహాత్మాగాంధీకి ఘన నివాళి

- ఆయన ఆశయ సాధనకు కృషిచేద్దాం
- మంత్రి నారా లోకేష్

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గుంటూరు జిల్లాలో పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలు, ప్రజా సంఘాల కార్యాలయాలు, విద్యాసంస్థలలో గాంధీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సముపార్జన కోసం సత్యం, అహింస అనే ఆయుధంతో ఆనాడు గాంధీ చేసిన స్మరించుకున్నారు. సత్యం, అహింసలే ఆయుధాలుగా దేశానికి స్వాతంత్ర్య సముపార్జించిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంత్రి నారా లోకేష్ తాడేపల్లిలో ఘన నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం కృషిచేద్దామని పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్ కార్యాలయంలో:** గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ నేతృత్వంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు లింగంశెట్టి ఈశ్వర రావు, షేక్ మస్తాన్ వలి, గద్దం పాల్ విజయ్ కుమార్, బిళ్ళా సునీల్, తోడేట్టి సందీప్, చుక్కా చంద్రపాల్, వెంకట కృష్ణ, మైల కిరణ్, పలగాని రామకృష్ణ, గోలపాటి శ్రీను, మల్లెల మోషే, పరిశుద్ధరావు, వాల్మీకి శ్రీనివాసరావు, షేక్ నాగూర్ బాబు, షేక్ బాషా, కోటంచెట్టి కొండయ్య, చెన్నంశెట్టి సాంబశివరావు, గుప్తా, గౌర వెంకటేశ్వరరావు, పిడతల భాగ్యరాజ్, జయపాల్, షేక్ జాని తదితరులు పాల్గొన్నారు.

**మంగళగిరిలో:** జాతిపిత మహాత్మా గాంధీకి గురువారం మంగళగిరి పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, మహిళా కన్వీనర్ కాగితాల స్వాతి గౌడ్, ధన గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జజ్జనం వరప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షుడు ఉడతా శీను తదితరులు పాల్గొన్నారు.

**తాడేపల్లిలో:** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం తాడేపల్లి టీడీపీ పట్టణ కార్యాలయంలో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, ఇతర టీడీపీ నాయకులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపి తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, మేకా పుల్లారెడ్డి, మరియన్న, వనమా సుధాకర్, కే శివప్రసాద్, బండి వెంకన్న, ఉద్దంటి ధనుష్, దర్శి హరికృష్ణ, ఎస్కే మస్తాన్‌వలి, ఆడపా నరేష్, ఎండి అంజాద్, బాబావలి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ కార్యాలయంలో:** తాడేపల్లి మండల టీడీపీ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కుంచనపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరా సుబ్బారావు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కానుగోలు కోటేశ్వరరావు, కంచర్ల రంగారావు, అరవపల్లి శ్రీనివాస్, చిగురుపాటి సుబ్బారావు, కాసరగడ్డ శ్రీనివాసరావు, బొర్రా కృష్ణ వందన, దాసెట్టి అరుణ, శేషంశెట్టి శ్రీనివాసరావు, గాదె వినయ్, బొమ్మారెడ్డి కోటిరెడ్డి, కాజా భరత్, మారుమాక రాజేష్, బుల్లా మరియదాసు పాల్గొన్నారు.

**ప్రత్తిపాడులో:** భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పుష్పాలతో నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వీర రాఘవయ్య భారతదేశ స్వాతంత్రోద్యమంలో గాంధీజీ పాత్రను విద్యార్థులకు వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.ప్రతాప్ కుమార్, ఎన్‌సీసీ ఇన్‌చార్జ్ కెప్టెన్ పి.శ్రీనివాస్, పొలిటికల్ సైన్స్ హెచ్ఓడీ కె.శ్రీనివాస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**కాకుమానులో:** మహాత్మ గాంధీజీ వర్ధంతి

సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బి.వెంకటస్వామి గురువారం గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**పెదకూరపాడులో:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి హెచ్ఎం రమణ పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఉద్యమాలు చేపట్టి స్వాతంత్ర్యాన్ని చేపట్టిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని ఆయన కొనియాడారు.

**దుర్గిలో:** స్వాతంత్ర సమరయోధుడు అహింసవాది మహాత్మాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, యువత ఆయన ఆశయ సాధనకై కృషి చేయాలని ఉపాధ్యాయులు ఏచూరి రమేష్ బాబు అన్నారు. మండల కేంద్రమైన దుర్గిలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి గురువారం నిర్వహించారు. మెయిన్ బజారులో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పలువురు ఆర్య వైశ్య సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెలిదండి శ్రీనివాసరావు, కాసుల ప్రసాద్, పలుచూరి నాగేశ్వరరావు, కపలవాయి టెంపర్ శ్రీను, చి దేళ్ల రత్తయ్య, ఆత్మ కూరు ఆంజినేయులు, కాసుల లక్ష్మీనారాయణ, వెచ్చా శ్రీను, కపలవాయి శీను, పాల్గొన్నారు.

**దుగ్గిరాల :** మండల కేంద్రమైన దుగ్గిరాలలో టీడీపీ కార్యాలయం నందు గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు తెలియజేశారు. మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణప్రసాద్, డీసీ చైర్మన్ గొర్నేని అనిల్, జనసేన నాయకులు ఎద్దు మణికంఠ, కేశం నేని వాసుబాబు, ఇత్తడి చంటి, స్త్రీ శక్తి మహిళలు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

మా క్లయింటు నుండి వివరణ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన **కొండముది మహాలక్ష్మీ భర్త (లేట్) కొండముది బాబురావు,** డోర్. నెం. 5-291, అత్మకూరు గ్రామము, మంగళగిరి మండలం, గుంటూరుజిల్లా. మా క్లయింటు భర్త గారైన కొండముది బాబురావు తండ్రి నాగయ్య ఇది నా క్లయింటు భర్త గారి ఆధార్ కార్డు నందు నమోదు అయివున్నది. సదరు ఆధార్ కార్డు నెం. 8677 5639 0907. కానీ నా క్లయింటు భర్త గారి పేరు కొండముది వెంకటేశ్వర్లు తండ్రి నాగయ్య గా నా క్లయింటు భర్త గారి గ్రామస్తులు అలా పిలిచేవారు అది నా క్లయింటు భర్త గారి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ **నెం.361/1975,** అమరావతి సబ్ రిజిస్ట్రారు వారిచే రిజిష్టరు చేయబడిన డాక్యుమెంటు నందు నమోదు కాబడినది. పై తెల్పిన నా క్లయింటు భర్త గారి పేర్లు నందు ఎవ్వరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్నయెడల సదరు అభ్యంతరములను ఈ ప్రకటన వెలువడిన **15 రోజుల** లోపు దిగువ తెల్పిన మా చిరునామాకు లిఖితపూర్వకముగా తెలియజేయవలెను, గడువు పిమ్మట తెలియ జేయు అభ్యంతరములు మా క్లయింటును బైండు చేయజాలవు.

పై తెల్పిన నా క్లయింటు భర్త గారి పేరు కొండముది బాబురావు మరియు కొండముది వెంకటేశ్వర్లు రెండు పేర్లు ఒకే వ్యక్తివి.

**పచ్చల శ్యాంబాబు, న్యాయవాది**
**మంగళగిరి, గుంటూరు జిల్లా**
సెల్ : **6302743231, 9052997246**
మంగళగిరి, తేది: **29-01-2025**

**బహిరంగ ప్రకటన**

1)చెన్నుపాటి వెంకట స్వామి గారి కుమారుడు చెన్నుపాటి రాంబాబు నివాసం ఫ్లాట్ నెం.501, శ్రీ నిలయ డీలక్స్ అపార్టుమెంట్, నిర్మల నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా మరియు 2)తాళ్ళూరి వెంకటేశ్వర్లు గారి కుమారుడు తాళ్ళూరి రమేష్ నివాసం డోర్ నెం.4-1-39, 1వ లైను, రామన్న పేట, గుంటూరు టౌన్ వారి వద్ద నుండి సంజాయిషి పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు అయిన 1)చెన్నుపాటి రాంబాబు మరియు 2)తాళ్ళూరి రమేష్ ఇద్దరూ కలిసి గుంటూరు సిటీ, ఫ్లాట్ నెం.003, రామన్నపేట, కొరిటెపాడు నందు M/s. R AND R CONSTRUCTIONS' అను పేరుతో ఒక ఫరంను ఏర్పాటుచేసి భాగస్వామ్యంతో వ్యాపారం నిర్వహించుకొను నిమిత్తం ది.29-10-2020వ తేదిన వారు ఇరువురు కలిసి ఒక పార్టనర్ షిప్ దస్తావేజు వ్రాయించుకుని దానిని ద.నెం.311/2020గా గుంటూరు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయం నందు రిజిస్ట్రార్ చేయించుకొని ఉన్నారు. అదేవిధంగా M/s. R AND R CONSTRUCTIONS' తరపున Managing partner గా చెన్నుపాటి రాంబాబు గారు వ్యవహరించే విధంగా ఏర్పటు చేసుకుని ఇప్పటి వరకు దిగ్విజయంగా వారు ఇరువురు కలిసి వ్యాపారం నిర్వహించుకొనుచున్నారు. పైన పేర్కొన నాక్లయింట్లు ఇద్దరికీ వయస్సు పైబడినందున, ఆరోగ్య రీత్యా వ్యాపార కార్యకలాపాలు సరిగ్గా నిర్వహించలేకపోవుట కారణంగా పై తెలిపిన పార్టనర్ షిప్ దస్తావేజు రద్దు పరుచుకునేందుకు వారు ఇరువురు కలిసి నిర్ణయించుకోవడమైనది. భవిష్యత్తులో M/s. R AND R CONSTRUCTIONS' అను పేరుతో ఏటువంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించబోమని ఈ ప్రకటన ద్వారా యావన్మంది ప్రజానీకానికి తెలియపరచడమైనది.

**దామచర్ల శ్రీనివాసరావు,** అడ్వకేట్,
గుంటూరు, సెల్: 8297230112

## ఫ్లెక్సీలను తొలగించండి : కమిషనర్

**విశాలాంధ్ర-మాచర్ల:** ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లా లలో జరుగనున్న పట్టభద్రుల ఎన్నికల దృష్ట్యా మాచర్ల పట్టణంలోని అన్ని పొలిటికల్ పార్టీల బ్యానర్లు ఫ్లెక్సీలను తొలగించాలని కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు కోరారు. కమిషనర్ వేణుబాబు మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పట్టభద్రుల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన దృష్ట్యా బ్యానర్స్ ఫ్లెక్సీలను తొలగింపుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఫ్లెక్సీలను స్వచ్ఛందంగా తొలగించి సహకరించాలని ఆయన కోరారు.

## ఉండవల్లి శ్రీదేవిని కలిసిన ఆర్సీఎం చర్చి సంఘస్తులు

**విశాలాంధ్ర-తాడేపల్లి :** తాడేపల్లి మాదిగ కార్పొరేషన్ ఛైర్మెన్ కార్యాలయంలో మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవిని మర్యాద పూర్వకంగా గురువారం కలిసిన ఆర్సీఎం చర్చి సంఘస్తులు, సంఘ పెద్దలు, ఆర్సీఎం చర్చి యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మేరీ మాత మహోత్సవాలు' పార్దన ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనాలని ప్రేమపూర్వకంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆర్సీఎం చర్చి సభ్యులు రవికుమార్, సుబ్బారావు, కిరణ్, గోవింద్, ఎస్సీ సెల్ నాగ భూషణం, అరవింద్, చర్చి యూత్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విశ్వవిద్యాలయానికి స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

**విశాలాంధ్ర-మాచర్ల:** మండల పరిధిలోని తాళ్ళపల్లి గ్రామంలో ప్రతిపాదించిన కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిన స్థలాన్ని గురువారం కేంద్రియ విద్యాలయ సంగటన్, న్యూఢిల్లీ నుండి అడిషనల్ కమీషనర్ రెజి. వి.ఆర్.నాద్, కె.వి.యస్. రీజినల్ అధికారి ఎం.ఆర్.ఓ కిరణ కుమార్, స్పెషల్ అధికారి డి.గబ్రు నాయక్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఎన్.హెచ్ 565 నుండి కేటాయించిన 12 ఎకరాల స్థలానికి ఉన్న దూరం, మౌలిక వసతుల వంటి వాటిని పరిశీలించారు. అనంతరం కేంద్రియ విద్యాలయం తాళ్లపల్లి నిర్మాణం జరిగే లోపు తాత్కాలికముగా కేంద్రియ విద్యాలయం ఏర్పాటు చేయుటకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గదులను పరిశీలించినారు. ఎంఈఓ అల్లిసురేష్, ఎంపీడీవో ఆర్.ఈ.వి. ఫణి కుమార్ నాయక్, పంచాయతీరాజ్ డిఇ పి.విభీషణ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## గోనె సంచుల తయారీ కేంద్రాలను కలెక్టర్ పరిశీలన

**విశాలాంధ్ర-నరసరావు పేట:** పట్టణ పరిధిలోని యలమంద గ్రామం చిన తురక పాలెంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు గురువారం పర్యటించారు. ఆయన అక్కడి గొనె సంచుల తయారి దారుల చిన్న తరహా పరిశ్రమలను పరిశీలించి వాటి స్థితిగతులు, ఎప్పటి నుండి గొనె సంచులు తయారు చేస్తున్నారు తదితర వివరాలు గురించి అక్కడి వారని అడిగి వివరాలు సేకరించారు. అదేవిధముగా గొనె సంచుల తయారికి మిషన్లు ఏర్పాటుకు గ్రూపులుగా ఏర్పడితే 10 లక్షల వరకు ఆర్థిక సాయం అందించే విధముగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యల్లమంద గ్రామ పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు గ్రామ వాసి పుల్లంగుల ఏడుకొండలుకు ఇంటిని మంజూరు చేయడం జరిగింది. సదరు ఇంటి నిర్మాణ పనులను కలెక్టర్ అరుణ బాబు పరిశీలించారు. కార్యక్రమములో రెవిన్యూ డివిజినల్ అధికారి మాదవీలత, మండల అధికారులు, వివధ శాఖల అధికారులు పాల్గొన్నారు. చిన తురక పాలెం గ్రామలోని 8వ తరగతి వరకు ఉన్న ఉర్దూ పాటశాలలో 9,10వ తరగతి ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ యలమంద పర్యటనలో భాగంగా గ్రామస్తులు కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఉర్దూ పాతశాలను సునిశితంగా పరిశీలించారు. రెవిన్యూ డివిజినల్ అధికారి మాదవీలత, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి బాలూ నాయక్,యల్.డి.యం. రాం ప్రసాద్, నైపుణ్యాభివృద్ధి శాఖాధికారి తమ్మాజీరావు, మండల రెవిన్యూ అధికారి వేణుగోపాల్, వివధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్ల సమస్యలను పరిష్కరిస్తాం : మంత్రి పెమ్మసాని

**విశాలాంధ్ర-గుంటూరు సిటీ:** స్కూళ్లలో పూర్తిస్థాయి సౌకర్యాలు, చదువుకు మించిన కలలు విద్యార్థులకు అందించాలని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. స్థానిక వెల్‌కమ్ హోటల్లో గురువారం జరిగిన ఇండిపెండెంట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ 4వ వార్షికోత్సవ సమావేశ కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత స్థానమైన గురువులు విద్యార్థులకు అన్ని విషయాల్లో మద్దతుగా ఉండాలన్నారు. ప్రైవేట్ స్కూల్లో ఎలాంటి సమస్య వచ్చిన పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటాం అన్నారు. ఆచరణాత్మకమైన సాంకేతిక విద్యా విధానాన్ని అమలు చేయడంలో ప్రైవేట్ స్కూల్స్ ముందుండాలన్నారు. ఇలాంటి సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉండని కారణంగా ఆయా సౌకర్యాలను విద్యార్థులకు పూర్తి స్థాయిలో అందజేయడంలో పారదర్శకత ప్రదర్శించా లన్నారు. పూర్తిస్థాయి అభివృద్ధి, విద్యా విధానం, విద్యా విధానం యొక్క పద్ధతి వంటివన్నీ తల్లిదండ్రులకు అర్థమయ్యేలా, పారదర్శకంగా తెలియజేయగలిగితే కచ్చితంగా మంచి విజయాలు సాధిస్తారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఐఎస్ఎంఎ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీ సిలబస్‌ను డిజిటలైజ్ చేయబోతున్నాం

- ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ మోంటుకుమార్ ఎం.పటేల్

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** ప్రస్తు తం రోజురోజుకు పెరుగుతున్న ఇండస్ట్రీ అవసరాలు, టెక్నాలజీలకు అనుగుణంగా ఫార్మసీ సిలబస్‌ను డిజిటలైజ్ చేయబోతున్నామని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ప్రెసిడెంట్ డాక్టర్ మోంటు కుమార్ ఎం.పటేల్ అన్నారు. విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్-ఏ ఫ్యూచరిస్టిక్ అప్రోచ్' అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌ను 'నెక్ట్స్‌జెన్ ఫార్మా కనెక్ట్-2025' అనే ఇతివృత్తంతో గురువారం ఘనంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించిన తర్వాత ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌కు సంబంధించిన సావనీర్‌ను విడుదల చేసారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ మోంటు కుమార్ ఎం.పటేల్ మాట్లాడుతూ పీసీఐ ద్వారా విద్యార్థులకు, అధ్యాపకులకు సరికొత్త టెక్నాలజీలపైన ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు స్కిల్స్ పెంపొందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రతి నెలా 150 మంది విద్యార్థులకు ట్రైనింగ్ అందించడానికి వీలుగా ట్రైనింగ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్ అనేది వైద్యరంగంలో ఒక కొత్త దిశను ప్రవేశపెడుతోందని, ఇది రోగులకు సరైన చికిత్స అందించడంతో పాటు, అనవసరమైన దుష్ప్రభావాలను తగ్గించే అవకాశం కల్పిస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు జరిగితే, ఆరోగ్య రంగం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. జన్యు ప్రొఫైలింగ్, ఖచ్చితమైన చికిత్సల వైపు ప్రయాణిస్తున్నప్పుడు, రోగుల డేటాను రక్షించడం, సమానత్వాన్ని నిర్ధారించడం, నైతిక ప్రమాణాలను పాటించడం మఅనంతరం ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఇన్నోవేటివ్ టెక్నాలజీస్ ఇన్ డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్‌మెంట్, ఫార్మాకో జీనోమిక్స్ అండ్ ప్రెసిషన్ థెరపాటిక్స్, నానోటెక్నాలజీ అండ్ టార్గెటెడ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్, కంప్యూటేషనల్ టూల్స్ అండ్ ఏఐ ఇన్ పర్సనలైజ్డ్ డ్రగ్ డిజైన్, ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ క్లినికల్ ట్రయల్ డిజైన్స్ ఫర్ ప్రెసిషన్ థెరపాటిక్స్, రోల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ ఇన్ టార్గెటెడ్ థెరపీ అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్,,పీసీఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఎస్ఎల్ఎన్ ప్రసాద్ రెడ్డి, ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.విల్లియం కారే, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాస బాబు పాల్గొన్నారు.

## లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్

**విశాలాంధ్ర-తెనాలి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ కార్యక్రమం జరుగుతుందని లెప్రసీ డిపార్ట్‌మెంట్ వారు తెలిపారు. తెనాలి పట్టణ పరిధిలో ఉన్నటువంటి అర్బన్ హెల్త్ ప్రైమరీ సెంటర్స్ నందు పనిచేయుచున్న 45 మంది వార్డు హెల్త్ సెక్రటరీలు, 45 మంది ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి ఎల్సిడిసి సర్వేను నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలనను సరించి పట్టణ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్ళి ఎవరికైనా స్పర్శలేని మచ్చలు ఉన్నాయేమో అని సర్వే చేశారని చెప్పారు. జనవరి 20వ తేదీ నుండి ఇప్పటికి వరకు జరిగిన సర్వే వివరాలను తెనాలి డివిజన్ డివై.డియంహెచ్ఓ డాక్టర్ అన్న పూర్ణకు వివరించారు. తెనాలి పట్టణ పరిధిలో 06 అర్బన్ హెల్త్ సెం టర్లు, 47 సచివాల యాలు ఉన్నా యని, 45 మంది వార్డులో హెల్త్ సెక్రటరీలు పనిచేస్తున్నారని చెప్పారు. ఇప్పటికి వరకు 82,968 మందిని పరీక్ష చేసి అందులో 83 మందిని అనుమానితులుగా గుర్తించారని అన్నారు.

## సీపీఎం 27వ మహాసభలు జయప్రదం చేయండి




**విశాలాంధ్ర- తెనాలి :** ఫిబ్రవరి 1,2,3వ తేదీలలో సిపిఎం 27వ మహాసభలు నెల్లూరులో జరుగుతాయని తెనాలి పట్టణంలోని సిపిఎం ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు కె.బాబూ ప్రసాద్ కరపత్రాలు పంపిణీ చేశారు. కె.బాబూ ప్రసాద్ మాట్లాడుతూ నేడు అనగా (31వ తేదీన) అన్నాబత్తుని పువేదిక వద్ద ప్రజలను ఉద్దేశించి నాయకులు మాట్లాడతారని చెప్పారు. ప్రజలు జాతాకు స్వాగతం పలికి కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. రాష్ట్రాన్ని దివాళ తీయించారని చెప్పారు. నిధులు లేవని చెప్పటం సరికాదని ఈ విషయాలన్నీ రాష్ట్ర మహాసభలలో చర్చించి నిర్ణయాలు చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో షేక్ హుస్సేన్ వలి, జి.వెంకటసుబ్బయ్య, జి.రాంబాబు, డి.రత్నబాబు, పి.మురళీకృష్ణారెడ్డి, టి.కాశివిశ్వనాదం, జి.ఏడుకొండలు, ఆర్.శివారెడ్డి, డి.రమణారెడ్డి, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇరు వర్గాల నిందితులు అరెస్ట్, రిమాండ్ : ఎస్సై

**విశాలాంధ్ర-దుర్గి:** ఇరువర్గాలకు చెందిన 9 మంది నిందితులను గురువారం అరెస్ట్ చేసి మాచర్ల కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి వారికి గురజాల సబ్ జైలు రిమాండ్‌కు ఆదేశించారని ఎస్సై సుధీర్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో మంగళవారం వినుకొండ కాశయ్య, వినుకొండ రమణ కుమారి ఇరువురు బంధువులు. అస్తి గొడవలు నేపథ్యంలో ఇరువర్గాలు కత్తులతో దాడులు చేసుకుని ఒకరినొకరు గాయపర్చుకున్నారు. ఈసంఘటనపై ఇరువర్గాలపై దుర్గి పోలీసు స్టేషన్‌లో హత్యా ప్రయత్నం కేసులు నమోదు చేశారు. మండలంలో ప్రజలు ఎవరైనా వారి మధ్య అస్తి గొడవలు, కుటుంబ తగాదాలు ఉన్న యెడల వారు పెద్దల సమక్షంలో మాట్లాడుకోవాలని లేదా పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇవ్వాలని, అలాకాకుండా శాంతి భద్రతలకు భంగం వాటిల్లే విధంగా గొడవలు పడితే అట్టివారిపై కఠినమైన సెక్షన్లతో కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అన్నారు.

## న్యూటన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు విప్రోలు ఉద్యోగాలు

**విశాలాంధ్ర-మాచర్ల:** మండలంలోని అలుగురాజుపల్లె న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ విప్రో కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో తమ కళాశాల విద్యార్థులు 27 మంది సెలెక్ట్ అయినట్టు కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ క్వాలిఫైడ్ అధ్యాపకులచే బోధించడం తమ కళాశాల ప్రత్యేకత అన్నారు. తమ కళాశాల నుండి ఇప్పటికే వందల సంఖ్యలో విద్యార్థులు ఉద్యోగాలు సాధించటం సంతోషకరమన్నారు. అనంతరం క్యాంపస్ లో సెలెక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి, టిపిఓ రామ్మోహన్ రెడ్డి ఉన్నారు.

## మహిళా కోలాట ప్రదర్శనకు తిరుమలలో అవకాశం

**విశాలాంధ్ర-పిడుగురాళ్ల:** పిడుగురాళ్ళకు చెందిన సక్కుబాయి మహిళా కోలాట బృందం ప్రదర్శనకు తిరుమలలో జరిగే వేడుకల్లో అవకాశం కల్పిస్తానని టీటీడీ బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి అన్నారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానాన్ని ఆయన గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన కమిటీ దుశ్యాలువా, పూల మాలలతో ఘన స్వాగతం పలికింది. కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు కొత్త రఘురామయ్య, ప్రధాన కార్యదర్శి మద్దాలి సుబ్బయ్య, కోశాధికారి చిట్టిపోలు సాంబశివ రావు తోపాటు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర



## బాధితులను పరామర్శించిన మంత్రి నాదెండ్ల మనోహర్

**విశాలాంధ్ర- తెనాలి :** తెనాలి మండల గ్రామం జాగర్లమూడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెనాలి పట్టణం 9వ వార్డుకు చెందిన గుంటూరు రమేష్ కుటుంబ సభ్యులను గురువారం మంత్రి నాదెండ్ల మనోహర్ పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా తెనాలి మండల గ్రామం మల్లెపాడుకు చెందిన చిలువూరి మాలతి కుంటుంబాన్ని కూడా పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు రాజకీయ పార్టీలు సహకారమందించాలి : కలెక్టర్

**విశాలాంధ్ర-గుంటూరు సిటీ:** ఉమ్మడి కృష్ణ-గుంటూరు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహాయ, సహకారాలు అందించాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ కోరారు. గురువారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ, డీఆర్వో షేక్. ఖాజావలి , ఆర్డిఓ కె. శ్రీనివాస రావు లతో కలసి కృష్ణ-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలలో ప్రకటనలకు, మైక్ అనౌన్స్మెంట్ కంటెంట్లకు అనుమతులు మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ(ఎంసిఎంసి) ద్వారా తీసుకోవాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్కాడ్ లను, చెక్ పోస్టులను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. పబ్లిక్ స్థలాల్లో సమావేశాలు, ర్యాలీ లు ఏర్పాటు చేసుకోవడానికి ఆర్ఓ వద్ద అనుమతి తీసుకోవాలన్నారు. విద్యా సంస్థల వద్ద ఎటువంటి ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనాలు చేయరాదని, ఎన్నికల అంశాలకు ముడిపడివున్న అధికారిక పర్యటనలు , నూతన పధకాల అమలు వంటి ఓటర్లను ప్రలోభపరచే ప్రకటనలు చేయరాదన్నారు. ఎన్నికలు స్వేచ్ఛయుత వాతవారణంలో సజావుగా కొనసాగేలా జిల్లా యంత్రాంగానికి రాజకీయపార్టీలు పూర్తి సహకారం అందించాలన్నారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులైన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, జియంసీ అదనపు కమిషనర్ ఓబులేశు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరచాలి : కలెక్టర్ డీకే బాలాజీ

**విశాలాంధ్ర-బంటుమిల్లి:** విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరిచి, కార్పొరేట్ పాఠశాలల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. బంటుమిల్లి గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విస్తృతంగా పర్యటించారు. ముందుగా బంటుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి భుజించి నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం ప్రతిరోజు అందించాలని, నాణ్యత ప్రమాణాలతో ఆహార పదార్థాలు ఉండాలన్నారు. పాఠశాలలో ప్రతి విద్యార్థికి వైద్య పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని, వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన రికార్డులో నమోదు చేయాలన్నారు. పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, ప్రతి సబ్జెక్టులో పట్టు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దా లన్నారు. తమ సొంత పిల్లల వలె విద్యార్థులను చూడాలని కలెక్టర్ డీ.కే బాలాజీ ఉపాధ్యాయులకు సూచించారు.

### ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ద చూపాలి : కలెక్టర్

**బంటుమిల్లి :** ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ద చూపి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషిచేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. బంటుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అవుట్

పేషంట్ (ఓపి) రిజిస్టర్‌ను పరిశీలించి ఎంతమంది వైద్య సేవలు పొందుతున్నారని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న మందులను, రికార్డులనుపరిశీలించి గడు వు తీరిన మందులు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. మందులను అందుబాటులో ఉంచుకోవా లని వైద్యాధికారులకు కలెక్టర్ తెలిపారు.

## రైలులో చోరీ చేసిన ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

**విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) :** రైలులో ప్రయాణిస్తున్న ఒక వ్యక్తికి చెందిన నగదు ఉన్న బ్యాగ్‌ను చోరీ చేసిన ముగ్గురు వ్యక్తులను పట్టుకుని రూ.64 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నామని గవర్నమెంట్ రైల్వే పోలీసు (జిఆర్‌పి) డిఎస్పీ జి.రత్నరాజు తెలిపారు. గురువారం రైల్వే ఎస్పీ కార్యాలయంలో నిందుతులను, నగదును విలేకరుల ముందు ప్రవేశ పెట్టారు. డీఎస్పీ మాట్లాడుతూ 24న రాజమండ్రికి చెందిన బంగారు నగలు వ్యాపారం చేసే పింటూ జ్యూయలర్స్ అధినేత తన సహాయకుడు అయిన మనోజ్ కుమార్ జైన్‌ను చైన్నైలో బంగారు నగలు కొనుగోలు కోసం రూ.64 లక్షలు ఇచ్చి రైలు నెం 20896 భువనేశ్వర్ నుండి రామేశ్వరం వెళ్ళు ఎక్స్‌ప్రెస్ లో బి-2 కోచ్‌లో బయలుదేరారు. రైలు విజయవాడ చేరుకుని బయలుదేరుతున్న సమయంలో నగదు ఉన్న ట్రాలీ బ్యాగ్ కనిపించలేదు. వారు వెంటనే రైల్వే పోలీసులకు పిర్యాదు చేశారు. తక్షణం స్పందించిన జీఆర్‌పీ సీఐ జె.వెంకట రమణ రైల్వే ఎస్పీ రాహుల్ దేవ్‌సింగ్ సమాచారం అందించారు. ఆయన అదేశా లతో సీసీ టివీలను పరిశీలించగా ముగ్గురు అనుమానస్పద వ్యక్తులను గుర్తించారు. నిందుతులను పట్టుకోవటానికి మూడు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. వారి పర్యవేక్షణలో రాజమండ్రిలోని గోకవరంకు చెందిన ఆకుల సాయి, పెండెం ప్రసన్నకుమార్, వళ్ళూరిమహేష్‌అనే ముగ్గురు విజయవాడ రైల్వేస్టేషన్ ఈస్టు బుకింగ్ వద్ద అనుమానస్ప దంగా సంచరిస్తూ ఉండటంతో టీం సభ్యులు అదుపులోకి తీసుకుని వారి బ్యాగ్‌లను తనిఖీ చేయగా సాయి వద్ద రూ.60 లక్షలు మిగిన ఇద్దరు దగ్గర రూ.2 లక్షలు చొప్పున నగదు లభించిం దిందన్నారు. వారిని విచారణ చేయగా తామే ఆ నేరం చేసినట్లు అంగీకరించారన్నారు. తమ సిబ్బంది తక్షణం రంగం లోకి దిగి పోగట్టుకున్న నగదును పూర్తిగా పట్టుకొవటంలో సఫీకృతం అయ్యిరని అందుకు ప్రత్యేక టీంసభ్యులు డి.రత్నా కర్, జి.రాజేష్ కుమార్, పి.మల్లికార్జునరావు,అబ్దుల్ కలీల్, వి.శ్రీనివాసరావు, అభినందించారు. నిందుతులను పట్టుకోవట ంతో ఆర్పీఎఫ్ సిఐ ఫతే అలీ బేగ్,ఆర్పీఎఫ్ ఎస్ఐ మకట్‌లాల్ నాయక్ పూర్తి సహకారం అందించారన్నారు. నిందుతులను కోర్టులో హాజరు పరచనున్నామని డిఎస్పీ తెలిపారు.

## జనచైతన్య శ్రేష్ఠ గ్రూప్స్ అధినేత మాదల చైతన్య రూ.25 లక్షలు అందజేత

**విశాలాంధ్ర-తాడేపల్లి :** టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి కోసం జనచైతన్య శ్రేష్ఠ గ్రూప్స్ అధినేత మాదల చైతన్య రూ.25 లక్షలు చెక్కును అందజేశారు. ఉండవల్లిలోని మంత్రి నారా లోకేశ్ నివాసంలో గురువారం లోకేష్‌ను మాదాల చైతన్య మర్యాదపూర్వకంగా కలిసి చెక్కును అందజేశారు. కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటున్న ఏకైక టీడీపీ చైతన్య కొనియాడారు. అటువంటి పార్టీ ఖర్చుచేసే ప్రతీ పైసా కార్యకర్తల సంక్షేమానికి దోహదపడుతుందనే నమ్మకంతో తాను చెక్కును అందించారు. పార్టీ మనకు ఏం ఇచ్చిందని కాకుండా పార్టీకి మనం ఏం ఇచ్చామనే ఆలోచన ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 74 ఏళ్ల వయసులో సైతం రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం నిరంతరం తపన పడుతున్న చంద్రబాబుకు, లోకేష్‌కు తాము ఎప్పుడు అండగా ఉంటామన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా టిడిపి అండగా ఉంటుందని వారు వెల్లడించారు. లోకేష్ మాట్లాడుతూ మాదాల చైతన్య భవిష్యత్‌లో మరిన్ని ర్యక్రమాలు చేపట్టి, ప్రజలకు చేరువ కావాలని సూచించారు.

## సర్వ మానవ సౌభ్రాతృత్వ ప్రేమ భావన పెంపొందాలి

**- వేముల హాజరత్తయ్యగుప్తా**

**విశాలాంధ్ర-విజయవాడ:** ప్రజలలో సర్వ మానవ సౌభ్రాతృత్వం పెంపొందించినప్పుడే సమాజంలో అహింసామార్గం ద్వారా ప్రశాంతత ఏర్పడుతోందని గాంధీజీ కన్న కలలు నిజమవుతాయని, ఎవరి పట్ల వివక్షత చూపరాదని ప్రముఖ సామాజిక ఆధ్యాత్మికవేత్త వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పటమట, అంబేద్కర్ నగర్, 14వ వార్డు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవద్ద గాంధీజీ వర్ధంతి సందర్భంగా గాంధీజీ, కస్తూరిబాలకు నివాళులు అర్పించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి సమాజంలో ప్రేమ ఆప్యాయత అనురాగాలు పెంచి, అందర్నీ సమ భావనతో చూస్తూ, కుష్టు వ్యాధి లక్షణాలు ఉంటే వారిలో స్వాంతన చేకూర్చి వైద్య సేవలు అందిస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. చింతా వెంకటేశ్వర్లు సారథ్యం వహించగా, డాక్టర్ లక్ష్మీ స్నేహ, జయలక్ష్మి, న్యాయవాది పైడా భాను, మాజీ మునసబు నల్లూరి వెంకట సుబ్బారావు, రజిత, టెంపుల్ ప్రసాద్, పి. నాగేశ్వర రావు, ప్రాథమిక కేంద్రం ఉద్యోగులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డిపై కొనకళ్ళ ఆగ్రహం

- రాష్ట్రంపై రూ.10లక్షల కోట్ల అప్పల భారం
- మరో రూ.1.40వేల కోట్ల
- 7 నెలల్లో రూ.22 వేల కోట్లు బకాయిలు చెల్లించిన సీఎం చంద్రబాబు నాయుడు

**విశాలాంధ్ర-బ్యూరో మచిలీపట్నం :** ఒక్కసారి ఛాన్స్ అంటూ ఆంధ్రప్రదేశ్ ప్రజలను అర్ధించి గెలిచి, అవకాశం ఇచ్చిన రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేసి ఆర్థిక వ్యవస్థను దివాలా తీయించారని జగన్ రెడ్డిపై ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయిదేళ్ల కాలంలో జగన్ ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేయగా 1.40 వేల కోట్ల రూపాయల మేర బకాయిలు పెట్టిందని, ఇప్పుడవి తమ ప్రభుత్వానికి గుదిబండగా మారితే ప్రజలకు శాపంగా పరిణమించిందని విరుచుకు పడ్డారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఏర్పాటైన 7 నెలల కాలంలో జగన్ ప్రభుత్వం బకాయి పెట్టిన ఆరోగ్యశ్రీ, ధాన్యం, ఫీజు రీఎంబర్స్‌మెంట్ కు రూ. 22 వేల కోట్లను సీఎం చంద్రబాబు నాయుడు చెల్లించారన్నారు. గురువారం చైర్మన్ నారాయణ రావు కృష్ణాజిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక అసమర్థుడు పాలన వలన రాజ్యం ఎంతమేర నష్టానికి గురవుతుందో ఏపిని చూస్తే ఇట్టే అర్థమవుతుందన్నారు. ఐదేళ్ల జగన్ పాలన వలన రాష్ట్రాభివృద్ధి 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లడమే కాకుండా అన్ని వ్యవస్థలూ నిర్వీర్యం అయ్యాయన్నారు. ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దివాలా తీసిందని, 5 ఏళ్ళ కాలంలో జగన్ రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేస్తే వాటి అసలు, వడ్డీ తీర్చడానికి ఏడాదికి రూ. 71 వేల కోట్లు అవసరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్ల జగన్ పాలనలో పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలకు రూ. 1.40 లక్షల కోట్ల బకాయిలు పెట్టారని, ఫీజు రీయంబర్స్‌మెంట్ కింద రూ. 3,282 కోట్లు, చిక్కిలు, కోడిగుడ్లుకు రూ. 256 కోట్లు, వసతి దీవెనకు రూ.989 కోట్లు మేర జగన్ బకాయిలు పెట్టారన్నారు. ఆరోగ్యశ్రీకి రూ. 1800 కోట్లు, ధాన్యం కొనుగోలుకు రూ.1600 కోట్లు, ఇరిగేషన్ కాంట్రాక్టర్లకు రూ. 19 వేల కోట్లు, గృహ నిర్మాణానికి రూ. 7,800 కోట్లు, ఉపాది హామీకి రూ. 2,100 కోట్లతో పాటు ఉద్యోగు లకు రూ. 20 వేల కోట్ల మేర బకాయిలు పెట్టారన్నారు. ఇక ప్రజా ధనాన్ని దుబారా చేయడంలో ఆయనే సాటి ఐదేళ్ల పాలనలో జగన్ తన జల్సాలకు, విలాసాలకు, ప్రచార మాద్యమాలకు రూ. 19,871 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని చైర్మన్ కొన కళ్ళ నారాయణరావు మండిపడ్డారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బాబాప్రసాద్, జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాసు, టౌన్ పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, జిల్లా ప్రచార కార్యదర్శి పివి. ఫణి కుమార్, గోకుల్ శివ, పామర్తి నరేష్, కరెడ్ల సుశీల, వసంత కుమారి తదితరులు పాల్గొన్నారు.